News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :165 | ఖమ్మం | బుధవారం, జూలై 30, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలి



భాగ్యనగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చే లక్ష్యంగా.. రానున్న పాతికేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, కేబుల్ వ్యవస్థపై దృష్టి పెట్టాలన్నారు. ఓఆర్ఆర్ వరకు వారసత్వ కట్టడాలను పరిరక్షించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని చెప్పారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధిపై కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాతబస్తీ మెట్రో, మూసీ రివర్ ఫ్రంట్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు.
"విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్ క్యాండిడేట్
# పక్కా లోకల్!!

### క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్

టికెట్ ఎవరికి అనేది పార్టీ నిర్ణయిస్తుంది
ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగురేస్తం
కంటోన్మెంట్ బైపోల్ ఫలితాలే రిపీట్ అవుతాయన్న మంత్రి

బలమైన అభ్యర్థి కోసం సర్వే చేయిస్తున్నం



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉందని వివరించారు. పలువురు నేతలు జూబ్లీహిల్స్ నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇస్తే వారే పోటీ చేస్తారని తెలిపారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థిపై సర్వే జరుగుతోందని వెల్లడించారు. అభ్యర్థులు ఎవరున్నా.. అందరూ కలిసి పనిచేస్తారని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు

వివరాలు 2లో..

## సిద్దిపేటలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి..




తెలంగాణ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు మండలాల్లో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నారు. సిద్ధిపేట జిల్లాలో ఇన్ ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి కలెక్టర్ తో కలిసి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వివేక్ వెంకటస్వామి.. కొత్త రేషన్ కార్డ్ ల కోసం తెలంగాణ ప్రజలు 10 సంవత్సరం నుంచి ఎదురు చూశారు. ముఖ్యమంత్రి రేవంత్ తెలంగాణ ప్రజల సమస్యలు మీద దృష్టి సారిస్తున్నారు. అందుకే రేషన్ కార్డ్ లు, డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారు. గత ప్రభుత్వం రేషన్ లో దొడ్డు బియ్యం ఇచ్చింది. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నారు. ప్రతి సంవత్సరం సన్న బియ్యం కోసం 9 వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తుంది. మహిళల

వివరాలు 2లో..

## బీసీ బిల్లు సాధన కోసం 72 గంటల దీక్ష చేస్తా



బీసీ బిల్లు ఎంత అవసరమో దేశానికి చాటి చెప్పేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష చేయనున్నట్లు చెప్పారు. బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అన్ని పార్టీలతో వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో తలపెట్టిన ధర్నా కేవలం బిహార్ ఎన్నికలను దృష్టి పెట్టుకుని చేస్తున్న డ్రామా అని విమర్శించారు. బీసీ బిల్లు విషయంలో చేయాల్సిన

వివరాలు 2లో..

## తెలంగాణలోని ఏపీ హోంగార్డులను రాష్ట్రానికి తీసుకురండి



తెలంగాణాలో ఉంటు న్న 400 మంది హెూమ్ గార్డులను ఏపీకి తీసుకురావాలని, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హెూమ్ మంత్రి అనితను కోరారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ. మంగళవారం ( జులై 29 ) హెూమ్ మంత్రి అనితను కలిసిన ఆయ న ఈమేరకు మంత్రి అనితకు వినతిపత్రం సమర్పించారు. అలాగే హెూమ్ గార్డులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలు

వివరాలు 2లో..

## మూసీ నది ఆక్రమించి పార్కింగ్ షెడ్లు ...
## తొలగించిన హైడ్రా



మూసీ నది ఆక్రమించి నిర్మించిన పార్కింగ్ షెడ్లను తొలగించింది హైడ్రా. మంగళవారం ( జులై 29 ) చాదర్ ఘాట్ బ్రిడ్జి ప్రాంతంలో కూల్చివేతలు చేపట్టారు హైడ్రా అధికారులు. చాదర్ ఘాట్ బ్రిడ్జి నుంచి ఉస్మానియా మార్చురీ వరకు ఉన్న ఆక్రమణలపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో కూల్చివేతలు చేపట్టారు హైడ్రా అధికారులు. మూసి నదిని ఆక్రమించి వాహనాల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారు ఆక్రమణదా రులు.మూసీ నదిలో మట్టి పోసి మరీ షెడ్డులు నిర్మనించి కిరాయికి ఇస్తున్నారు ఆక్రమ ణదా రులు. దీంతో హైడ్రాను ఆశ్రయించి ఫిర్యాదు

వివరాలు 2లో..

## మోదీ సర్కార్ భద్రతా వైఫల్యమే పహల్గాం ఉగ్రదాడి



:పహల్గాం ఉగ్రదాడి పూర్తి మోదీ సర్కార్ భద్రతా వైఫల్యమే అన్నారు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ. పహల్గాం దాడికి బాధ్యత వహించకుండా.. ఆపరేషన్ సింధూర్ క్రెడిట్ తీసుకుంటోందని విమర్శించారు. పాకిస్తాన్ లో కూర్చొని మనదేశంపై దాడి చేస్తే ఐబీ ఏం చేస్తోందని ప్రియాంకగాంధీ ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వైఫల్యానికి IB చీఫ్ రాజీనామా చేశాడా?..కేంద్ర హెూంమంత్రి రిజైన్ చేశాడా?..ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి కాదా? కనీస బాధ్యత కూడా హెూంమంత్రి తీసుకోలేకపోయాడు అని విమర్శించారు ప్రియాంకగాంధీ. పహల్గాం దాడికి ఎవరూ బాధ్యత వహిస్తారో చెప్పాలని కేంద్రాన్ని నిలదీశారు ప్రియాంక గాంధీ. కాశ్మీర్ లో పరిస్థితులు మారిపోయాయని కేంద్ర గొప్పలు చెప్పుకుంటోంది.. నిజంగా మారిపోతే పహల్గాంలో

వివరాలు 2లో..

## కేటీఆర్.. గుండెపై చేయి వేసుకుని నిజం చెప్పు
### మంత్రి సీతక్క సవాల్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. కేటీఆర్ తన ఇంటికి వచ్చాడని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఎందుకు క్లారిటీ ఇవ్వడం లేదు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు కాలేదని ఎందుకు చెప్పడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్?కు మధ్య ఓట్ల శాతం కొంచమే తేడా ఉంటే.. అదే పార్లమెంట్ ఎన్నికలకు వచ్చే వరకు బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. మరీ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లన్నీ బీజేపీకి వెళ్లాయా..? కేటీఆర్ గుండెపై చేయి వేసుకుని ఈ విషయాలపై సమాధానం చెప్పాలని సీతక్క చాలెంజ్ చేశారు. బీజేపీతో బీఆర్ఎస్ చీకటి ఒప్పందం పెట్టుకుందని ఆరోపించారు.

వివరాలు 2లో..

## పాడి కౌశిక్ రెడ్డికి 14 మంది ప్రైవేటు గన్‌మన్‌లతో భద్రత పెంపు!


- ప్రభుత్వం తరపున ఇప్పటికే నలుగురు గన్‌మన్‌లు
- తాజాగా 14 మంది ప్రైవేటు గన్‌మన్‌లతో మరింత భద్రత
- ఇటీవల ముఖ్యమంత్రిపై విమర్శల నేపథ్యంలో పార్టీ తరపున భద్రత పెంచిన బీఆర్ఎస్



బీఆర్ఎస్ నాయకుడు, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ప్రైవేటు సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికైనందున ప్రభుత్వం పరంగా ఆయనకు నలుగురు గన్‌మన్‌లు ఉన్నారు. తాజాగా బీఆర్ఎస్ ఆయనకు అదనంగా మరో 14 మంది ప్రైవేటు గన్‌మన్‌లను నియమించింది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఆయన విమర్శలకు కాంగ్రెస్ నాయకులు

వివరాలు 2లో..


# బ్యాంకుల్లో మూలుగుతున్న 67 వేల కోట్ల జనం డబ్బు : ఎవరూ క్లైయిమ్ కూడా చేయటం లేదంట..!




దేశంలోని ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకుల వద్ద ఎవ్వరూ క్లైయిమ్ చేయని డిపాజిట్ల సొమ్ము ఏటకు ఏట పెరుగుతూనే ఉంది. సోమవారం పార్లమెంటులో ఇచ్చిన సమాచారం ప్రకారం జూన్ 2025 చివరి నాటికి ఈ క్లెయిమ్ చేయని సొమ్ము రూ.67వేల 003 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడైంది. ఇందులో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థల వద్ద అత్యధికంగా రూ.58వేల 330కోట్ల 26లక్షలు ఉండగా.. ప్రైవేటు రంగ బ్యాంకింగ్ సంస్థల ఖాతాల్లో రూ.8వేల 673కోట్ల 72లక్షల సొమ్ము మూలుగుతోందని తేలింది.

ఇక బ్యాంకుల వారీగా డేటాను పరిశీలిస్తే.. మ్నెదటి స్థానంలో నిలిచిన స్టేట్ బ్యాంక్ వద్ద ఎవ్వరూ క్లైయిమ్ చేయని డిపాజిట్ సొమ్ము రూ.19వేల 329కోట్ల 92లక్షలు ఉండిపోయింది. రెండో స్థానంలో నిలిచిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఖాతాల్లో రూ.6వేల 910కోట్ల 67లక్షలు ఉన్నాయి. ఇక మూడో స్థానంలో నిలిచిన కెనరా బ్యాంక్ వద్ద క్లెయిమ్ చేయని డబ్బు రూ.6వేల 278కోట్ల 14లక్షలకు చేరుకుందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా చెప్పారు. ఇక ప్రైవేట్ రంగ బ్యాంకుల విషయానికి వస్తే.. ఐసీఐసీఐ బ్యాంకులో అత్యధికంగా రూ.2వేల 063కోట్ల45 లక్షలు అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు ఉండగా.. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో రూ.వెయ్యి 609కోట్ల 56 లక్షలు, యాక్సిస్ బ్యాంకులో రూ.వెయ్యి 360కోట్ల16లక్షల క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఉన్నాయని వెల్లడైంది. అయితే వీటిని ఖాతాదారుల చట్టపరమైన వారసులకు అందించటం కోసం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రలైజ్డ్ వెబ్ పోర్టల్ %ఖణ+ూవీ%ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇందులో అన్ని బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలు ఒకే చోట అందించబడుతున్నాయి.

# నైసార్ ప్రయోగం కౌంట్ డౌన్ నేటి నుంచి... ఎనెన్ని ప్రయోజనాలో?




ఈరోజు నుంచి జీఎస్ఎల్వీ కౌంట్ డౌన్ ప్రారంభం కానుంది. 11,200 కోట్లతో నాసా, ఇస్రో నైసార్ ఉపగ్రహాన్ని ఉమ్మడి ప్రయోగం చేయనుంది. రేపు నింగిలోకి నైసార్ ఉపగ్రహం దూసుకెళ్లనుంది. రేపు సాయంత్రం 5.40 గంటలకు %+ూాం-ఖీ%16 రాకెట్ ద్వారా నింగిలోకి నైసార్ ఉపగ్రహం దూసుకెళ్లనుంది. భూమి అణువణువును 12 రోజులకోసారి నిసార్ స్కాన్ చేసేస్తుంది. అడవులు, మైదాన ప్రాంతాలు, కొండలు, పర్వతాలు, పంటలు, జల వన రులు, మంచు ప్రాంతాలు.. ఇలా అన్నింటినీ జల్లెడ పడుతుంది. భూమి పొరల్లో ఒక్క అంగుళం మార్పు వచ్చినా గుర్తించేస్తుంది. కొండచరియలు విరిగిపడటాన్ని, భూకంపాలను, అగ్నిపర్వతాలు బద్దలవ డాన్ని ముందే గుర్తించేందుకు వీలుంటుంది. ఇది అమెరికా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థలు నాసా, ఇస్రో సంయుక్తంగా చేపట్టిన ప్రయోగం కావడం విశేషం.

**ప్రపంచంలోనే తొలిసారి...**

నైసార్ అంటే నాసా ఇస్రో సింథటిక్ అపార్చర్ రాడార్. ఒక ట్రక్కు పరిమాణంలో, 2,393 కిలోల బరువున్న నిసార్ ఉపగ్రహాన్ని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ ఎఫ్16 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనున్నారు. ఈ ఉపగ్రహం భూమికి 743 కిలోమీటర్ల ఎత్తున సూర్యానువర్తన కక్ష్యలో పరిభ్రమిస్తూ పరిశీలిస్తుంది. దీనిలో నాసాకు చెందిన ఎల్-బ్యాండ్, ఇస్రోకు చెందిన ఎస్-బ్యాండ్ రాడార్లు, రెండింటి డేటాను సమ్మిళితం చేసే డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపా ర్చర్ రాడార్, 12 మీటర్ల వ్యాసం ఉండే జల్లెడ వంటి ప్రత్యేక రాడార్ యాంటెన్నాలు ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇలాంటి ఉపగ్రహం ప్రపంచంలో ఇదే మొదటిది అని కూడా అంటున్నారు.

**భారత్ ఖర్చు ఎంతంటే?**

నిసార్ ప్రాజెక్టు ఖర్చును నాసా, ఇస్రోలకు చెరి సగం భరించనున్నాయి.. ఇందుకు అనుగుణంగా శాటిలైట్ డిజైన్, తయారీ, పరికరాలు, గ్రౌండ్ స్టేషన్లు, రాకెట్, ప్రయోగం బాధ్యతలను ఇరు దేశాలు విభజించుకున్నాయి. ప్రాజెక్టుకు మొత్తం రూ.11,200 కోట్ల వ్యయం అవుతుండగా.. అందులో ఇస్రోకు అవుతున్నది సుమారు పన్నెండు వందల కోట్ల రూపాయలేనని ఈ అంచనా. ఇస్రో రాకెట్ ప్రయోగాలు, నిర్వహణ ఖర్చులు చాలా తక్కువ కావడంతో మన దేశం భరించాల్సిన వ్యయం స్వల్పంగా ఉందని.. ప్రాజె క్టులో వాటా మాత్రం సగం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. భూమిపై అడవులు, పంటల విస్తీర్ణం, అభి వృద్ధి, పచ్చదనంలో తేడాలను.. నేల తేమను, నీటి వనరులను గుర్తిస్తుంది. వాటిలో ఎప్పటికప్పుడు వచ్చే తేడాలను గమనిస్తుంది. తగిన చర్యలు తీసుకునేందుకు వీలు కల్పించేలా ఈ ఉపగ్రహం ఉపయోగపడుతుంది. తుపానులు, వరదలు, సునామీలు, కార్చిచ్చులు వంటివాటి రియల్ టైమ్ డేటా ను అందించి.. సహాయక చర్యలు వెంటనే చేపట్టడానికి తోడ్పడుతుంది.

# కారును సరైన దారిలో నడిపించేదెవరు.. కేసీఆర్ పూనుకోరా?




బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ. తెలంగాణ ఉద్యమం నుంచి ప్రజల ఆదరాభిమానాలు గెలుచుకుని రెండుసార్లు అధికారంలోకి రాగలిగింది. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత వరసగా రెండు దఫాలు అధికారంలోకి వచ్చిన పార్టీ గత ఎన్నికల్లో ఓటమి పాలు కాగానే పార్టీలోని అగ్రనేత ఇంట్లోనే ప్రత్యర్థులు బయలుదేరడం ఆ పార్టీ క్యాడర్ జీర్ణించుకోలేకపోతుంది. వైసీపీ అధినేత జగన్ పరిస్థితి వేరు. ఆయన తన తండ్రి మరణం తర్వాత సొంతంగా వైసీపీని పెట్టుకున్నారు. అప్పటి వరకూ కలసిమెలసిన అన్నా చెల్లెళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత వేరుపడ్డారు. రాజకీయంగా విభేదాలు బయటపడ్డాయి. కానీ బీఆర్ఎస్ పరిస్థితి వేరు. నాటి టీఆర్ఎస్ వ్యవస్థాపకుడు కేసీఆర్ మాజీ ముఖ్యమంత్రి కాగానే ఇక్కడ అన్నా చెల్లెళ్లకు పడటం లేదు.

**ఇంటి సమస్యలను పరిష్కరించుకోవాలని...**

ఇది ఇప్పుడు అధికార పక్షానికి వరంగా మారింది. తెలంగాణలో ఏ సమస్యపైనా అధికార పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఉద్యమం చేయాలని భావించినా ముందు ఇంటి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచిస్తూ కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. ఇది గులాబీ పార్టీ నేతలకు మింగుడు పడటం లేదు. సొంత చెల్లెలు విమర్శలకు సమాధానం చెప్పలేని కేటీఆర్ ఫ్రస్టేషన్ లో తమపై లేని పోని నిందలు వేస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఒంటికాలిపై లేస్తున్నారు. ముందు కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలోనూ తన ఫోన్ తో పాటు తన కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా ట్యాప్అయి ఉంటాయని కవిత చేసిన వ్యాఖ్యలు కేటీఆర్ కు ఇబ్బందికరంగా మారాయి.

**కాంగ్రెస్ పై కాలుదువ్వుతుంటే...**

కాంగ్రెస్ పై కాలుదువ్వుతూ ముందుకు వెళదామని అనుకుంటే.. కవిత రూపంలో కాళ్లకు అడ్డంపడుతుదని అంటున్నారు. కల్వకుంట్ల కవిత తన సోదరుడితో రాజకీయంగా దూరమయ్యారు. ఆమె కనీసం తెలంగాణ భవన్ కు కూడా రావడం లేదు. అలాగే కేటీఆర్ కూడా కవిత పట్ల కఠిన వైఖరిని అవలంబిస్తున్నారని, ఆమె జాగృతి తరుపున చేసే కార్యక్రమాలకు బీఆర్ఎస్ నేతలు ఎవరూ వెళ్లవెద్దని ఆంక్షలు పెడుతున్నారని కవిత సన్నిహితులు ఆరోపిస్తున్నారు. తాను కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని, మరొకరి లీడర్ షిప్ తనకు అవసరం లేదని కవిత తెగేసి చెబుతున్నారు. కవిత, కేటీఆర్ ఉప్పునిప్పులా మారడంతో పాటు పార్టీతో పాటు ఇతర కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహిస్తున్నారు.

**కేసీఆర్ జోక్యం చేసుకోరా?**

బీఆర్ఎస్ ను బీజేపీలో కలిపిందుకు కుట్ర జరుగుతుందని, దానిని తాను అడ్డుకున్నానని గతంలో కవిత రాసిన లేఖ సంచలనమే అయింది. తాజాగా సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలు కూడా కవితకు ప్లస్ గా మారాయి. తాను చెప్పిందేనిజమని ఆమె సన్నిహితుల వద్ద వ్యాఖ్యానిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కేటీఆర్ బయటకు చెప్పకపోయినా కవిత పట్ల ఇప్పుడు కఠినంగా వ్యవహరించకుంటే భవిష్యత్ లో కష్టమేనని భావించి రానున్న కాలంలో పార్టీ పదవుల విషయంలో తన వర్గం వారికే ప్రాధాన్యత ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో కేసీఆర్ కూడా ఇద్దరి మధ్య సయోధ్యకు పెద్దగా ప్రయత్నించకపోవడం కూడా రాజకీయంగా చర్చనీయాంశమైంది. కుటుంబ పెద్దగా ఇద్దరినీ కూర్చోబెట్టి ఇద్దరి మధ్య తలెత్తిన విభేదాలను తొలగించే ప్రయత్నం చేయాలని పార్టీ నేతలతో పాటు క్యాడర్ కోరుకుంటున్నారు. ఇద్దరి మధ్య తాము నలిగిపోతున్నామని చెబుతున్నారు.

## బీజేపీ నా ఇల్లు...
## వేరే పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదు

- మొదటి పేజి తరువాయి

అన్నారు. ఆయన వెనుక కూడా కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. 200% కేంద్ర పెద్దలు తనను పార్టీలోకి ఆహ్వానిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడి విషయాలన్నీ హైకమాండ్ కు చెప్పిన తర్వాతే పార్టీలో చేరుతానని అన్నారు.

## బీసీ బిల్లు సాధన కోసం 72 గంటల దీక్ష చేస్తా

- మొదటి పేజి తరువాయి

పని చేయకుండా కాంగ్రెస్ పార్టీ సాగదీత ధోరణి అవలంభిస్తోందని మండిపడ్డారు. భాజపా నేతలు బీసీలకు అండగా ఉండాల్సిన సమయంలో తప్పించుకొని తిరుగుతున్నారని విమర్శించారు.

## కేటీఆర్.. గుండెపై చేయి వేసుకుని నిజం చెప్పు

- మొదటి పేజి తరువాయి

సీఎం రమేష్ కేటీఆర్ తనతో మాట్లాడిన విషయాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తానని అంటున్న కేటీఆర్ ఎందుకు రియాక్ట్ కావడం లేదని నిలదీశారు.

బీజేపీతో కుమ్మక్కు కావడం వల్లే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రాలేదన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అబద్ధాల మీద ఆధారపడి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా అభివృద్ధికి సహకరించాలి కానీ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని చురకలంటించారు. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితను జైలు నుంచి బయటకు తీసుకొస్తే బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తానని కేటీఆర్ తనతో చెప్పాడని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ స్వయంగా తన ఇంటికి వచ్చి ఈ ప్రతిపాదన పెట్టాడని ఆయన పేర్కొన్నారు. దీంతో సీఎం రమేష్ కామెంట్స్ తెలంగాణ పాలిటిక్స్?లో కాకరేపుతున్నాయి. సీఎం రమేష్ చెప్పినట్లుగా.. కేటీఆర్ ఆయన ఇంటికి వెళ్లారా..? వెళితే నిజంగానే బీఆర్ఎస్?ను బీజేపీలో విలీనం చేస్తామని ప్రతిపాదన పెట్టారా చెప్పాలని కాంగ్రెస్ నేతలు కేటీఆర్?ను డిమాండ్ చేస్తున్నారు.

## సిద్దిపేటలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి..

- మొదటి పేజి తరువాయి

కోసం ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసినా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో పథకాలు ఇస్తున్నారు. గతంలో మహిళలకు 25 పైసలు వడ్డీ రుణం ఇచ్చే వారు, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం వడ్డీ లేని రుణాలు ఇస్తున్న తీరును ఇతర రాష్ట్రాలు కూడా వడ్డీ లేని రుణాలు ఇవ్వడానికి అనుసరిస్తున్నాయి. సిద్దిపేట అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తాను అని రేవంత్ రెడ్డి అన్నారు.

## తెలంగాణలోని ఏపీ హోంగార్డులను రాష్ట్రానికి తీసుకురండి

- మొదటి పేజి తరువాయి

వర్తింప చేయాలని కోరారు రామకృష్ణ. తెలంగాణాలో ఉంటున్న మన హోంగార్డులను కానిస్టేబుళ్ళ నియామకాల్లో పక్కన పెట్టడం వల్ల చాలా నష్టపోతున్నారని.. కుటుంబ కారణాలు, ఆరోగ్య సమస్యలు, విద్యా అవసరాలు, భద్రతా దృష్టితో హోంగార్డులు తీవ్రంగా బాధపడుతున్నారని అన్నారు రామకృష్ణ. రాష్ట్ర విభజన సమయంలో హోంగార్డుల శాశ్వత పరిష్కారం జరిగి ఉండాల్సిందని, కానీ ఇప్పటికీ వారు అనిశ్చితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు రామకృష్ణ. ఈ అంశంపై తక్షణం సమగ్ర విచారణ జరిపి, హోంగార్డుల బదిలీలకు అనుమతించాల్సిందిగా హోమ్ మంత్రి అనితను కోరారు రామకృష్ణ.

సుమారు 400 మంది హోంగార్డులు ప్రస్తుతం తెలంగాణ నుండి ఏపీలో విధులు నిర్వహిస్తున్నారని... అలాగే ఏపీ నుంచి కూడా 400 మంది హోంగార్డులు తెలంగాణాలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. వీరందరిని వారివారి సొంతరాష్ట్రాలకు కేటాయించాలని కోరారు రామకృష్ణ.

## కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలి

- మొదటి పేజి తరువాయి

తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌లో తలెత్తకూడదు. కోర్ సిటీలోని కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి. నిర్మాణ రంగ వ్యర్థాలను నగరంలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చర్యలు తీసుకోవాలి. నగరంలోని మంచినీరు, మురుగు నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి.

మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా కొత్వాల్‌గూడ జంక్షన్‌లో ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలి. మూసీపై బ్రిడ్జ్ కం బ్యారేజీకి ప్రణాళికలు రూపొందించాలి. జూపార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలి”అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు జయేష్ రంజన్, మాణిక్ రాజ్, ఇలంబర్తి, శ్రీదేవి, సర్ఫరాజ్ అహ్మద్, ఆర్.వి.కర్ణన్, రంగనాథ్, కే.శశాంక, అశోక్ రెడ్డి, ఎన్.వి.ఎస్.రెడ్డి, నరసింహారెడ్డి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డికి 14 మంది ప్రైవేటు గన్‌మన్‌లతో భద్రత పెంపు!

- మొదటి పేజి తరువాయి

సైతం ప్రతి విమర్శలు చేశారు. ముఖ్యమంత్రిపై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు, ప్రజలు ఉరికించి కొడతారని కూడా కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డి పార్టీ తరఫున పెద్ద ఎత్తున సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# ఆగస్టు నుంచి యూపీఐలో మార్పులు ఇవే




ఆగస్టు నెల నుంచి యూపీఐ చెల్లింపుల్లో మార్పులు రానున్నాయి. ఈ మార్పులు ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమలు కానున్నాయి. ఈ మార్పులు యూపీఐ సర్వర్‌పై భారం తగ్గించడం, లావాదేవీల వేగం పెంచడం, సేవల్లో అంతరాయం లేకుండా చేయడం లక్ష్యంగా తీసుకున్నారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి ప్రతి రోజూ గరిష్టంగా యాభై సార్లు మాత్రమే బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. ఇది ఒకే యాప్ అయినా, వేరే యాప్‌లు అయినా కలిపి ఉంటుందని తెలిపింది. మొబైల్ నంబర్‌కు లింక్ అయిన బ్యాంక్ ఖాతాల సమాచారం రోజుకు ఇరవై ఐదు సార్లు మాత్రమే చూసేందుకు వీలుంటుంది.

**లావాదేవీల స్టేటస్...**

పెండింగ్ లో ఉన్న లావాదేవీ స్టేటస్ రోజుకు మూడు సార్లు మాత్రమే చెక్ చేయాల్సి ఉంటుంది. చెక్ చేయడాన్ని మధ్య కనీసం 90 సెకన్ల గ్యాప్ ఉండాల్సి ఉంటుంది. ఆటోపే అంటే నెట్ ఫ్లిక్స్, ఈఎంఐ, ఎస్ఐపీల వంటి లావాదేవీలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు ప్రాసెస్ కావు. . కొత్త బ్యాంక్ ఖాతాను యూపీఐ యాప్‌కి లింక్ చేయాలంటే మరింత కఠినమైన ధృవీకరణ ఉంటుందని కొత్త నిబంధనలు వెల్లడిస్తున్నాయి.

**సాధారణ వినియోగదారులకు...**

ఈ కొత్త తరహా నిబంధనలు తరచుగా బ్యాలెన్స్ చెక్ చేసే వారు, ఆటోపేలు ఎక్కువగా ఉన్నవారు మాత్రమే గమనించాల్సి ఉంటుంది. ప్రతి రోజూ సాధారణంగా వినియోగదారులకు పెద్దగా ఇబ్బంది ఉండదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. . ఈ మార్పులు వల్ల యూపీఐ సేవలు మరింత వేగంగా, నమ్మకంగా అందుబాటులోకి వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ నిబంధనల వల్ల అదనపు రుసుం ఏమీ పడదని, పరిమితికి మించి వినియోగిస్తే మాత్రం అంతరాయం నిపుణులు ఏర్పడే అవకాశం ఉంటుందని అంటున్నారు.

## పాఠశాల బస్సు కింద పడి మూడేళ్ల చిన్నారి మృతి

మహాదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లిలో విషాదం చోటు చేసుకొంది. ఓ ప్రైవేటు పాఠశాల బస్సు కింద పడి మూడేళ్ల చిన్నారి మృతి చెందింది. అంబటిపల్లికి చెందిన సింగనేని మల్లేశ్, భాగ్య దంపతుల కుమారుడు అనివిత్‌ను పాఠశాల బస్సు ఎక్కించడానికి కుమార్తెతో కలిసి తల్లి వచ్చింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు బస్సు కింద కుమార్తె శ్రీహర్షిణి (3) పడి అక్కడిక్కడే మృత్యువాత పడింది. మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# అట్టహాసంగా ప్రారంభమైన నవోదయ రీజనల్ టేబుల్ టెన్నిస్ పోటీలు.



సీ కే న్యూస్ యటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 29,అల్లూరి సీతారామరాజు జిల్లా యటపాక నవోదయ విద్యాలయం లో నాలుగు రాష్ట్రాల రీజనల్ స్థాయిలో టేబుల్ టెన్నిస్ పోటీలు నేడు యటపాక మండల అభివృద్ధి అధికారి శ్రీ ప్రేమ్ సాగర్, యటపాక జి. యం. ఆర్ పాలిటెక్నిక్ కాలెజి ప్రిన్సిపల్ శ్రీ రామా సత్యనారాయణగారు ప్రారంభించారు. వివిధ క్లస్టర్ నవోదయలనుండి వచ్చిన విద్యార్థులు మార్చి ఫాస్ట్ తో వందనం సమర్పించగా అతిథులు గౌరవవందనాన్ని స్వీకరించారు. మండల అభివృద్ధి అధికారి శ్రీ ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు చాలా ముఖ్యమని క్రీడలద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడిని తగ్గించుకొని అద్భుతాలు సృష్టిస్తారని మనసును విద్యను సమతుల్యం చేసేవి క్రీడలేనని ఈ జిల్లాలో నాలుగు రాష్ట్రాల రీజనల్ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు మా మండలంలో జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్య అతిథి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శ్రీ రామా సత్యనారాయణగారు మనదేశంలో క్రీడలకు క్రీడాకారులకు కొదువలేదనీ మీరందరూ ఉత్తమ క్రీడాకారులుగా వెలుగొందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ కె. టి. ప్రసాద్ గారు మాట్లాడుతూ మా నవోదయ విద్యాలయ సమితి మాకు ఈ అవకాశం కల్పించడం మా విద్యాలయస్థాయిని ఔన్నత్యాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. ఇంతకుముందు వివిధ ప్రాంతాల్లో జరిగిన క్లస్టర్ స్థాయి పోటీలలోయటపాక నవోదయ విద్యార్థులు దాదాపు 40మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో విజయకేతనం ఎగురవేసి వివిధ ప్రాంతాల్లో రీజనల్ స్థాయిలో ఆడుతున్నారనీ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

ఈ రీజనల్ టేబుల్ టెన్నిస్ క్రీడల్లో కృష్ణా, కడప, ఖమ్మం, షిమోగా, తుంకూర్, పతనంతిట్ట, వయనాడ్ క్లస్టర్ లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమం అనంతరం విచ్చేసిన అతిథులు వారి కరకమలములచే టేబుల్ టెన్నిస్ పోటీలను ప్రారంభించారు. విద్యాలయ జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ భాస్కరాచారి వందన సమర్పణ చేశారు ఇందులో వ్యాఖ్యాతగా ఇంగ్లీషు ఉపాధ్యాయురాలు శ్రీమతి లక్ష్మీప్రియ గారు వ్యవహరించారు

కార్యక్రమం చివర్లో ప్రిన్సిపల్ శ్రీ ప్రసాద్ గారు మరియు శ్రీ భాస్కరాచారి ముఖ్య అతిథులు శాలువాలతో సత్కరించి విద్యాలయ ఆర్ట్ ఉపాధ్యాయులు శ్రీ గౌరీశంకర్ గారు వేసిన చిత్రకళ ఖండాలను మరియు మొక్కలను సమర్పించి సన్మానించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం అందరూ పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఏసిపి కి వినతి పత్రం ఇచ్చిన జర్నలిస్టులు

- జర్నలిస్టు కారు ధ్వంసం కేసులో నిందితులను గుర్తించండి
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, నరేశ్
- తప్పకుండా న్యాయం చేస్తామని స్పష్టం చేసిన ఎసిపి లక్ష్మీనారాయణ



సి కే న్యూస్ షాద్ నగర్:జులై 29:షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా (కేపీ) కారును అర్ధరాత్రి ధ్వంసం చేసిన కేసులో నిందితులను గుర్తించాలని మీడియాపై జరుగుతున్న దాడులను అరికట్టాలని షాద్ నగర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. లక్ష్మీనారాయణను కోరారు. మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఎసిపిని కలుసుకొని వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు కేపీ కారు ధ్వంసం ఘటనపై రోజురోజుకు ఆయా రాజకీయ పార్టీలు, ఇతర ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని విచారణ త్వరగా సజావుగా చేపట్టి నిందితులను గుర్తించాలని ఎసిపి దృష్టికి తెచ్చారు. మీడియాపై పథకం ప్రకారం దాడులు నిర్వహించేందుకు కొందరు కుట్ర చేస్తున్నారని వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకొని మీడియా స్వేచ్ఛను కాపాడాలని ఏసిపిని కోరారు. ఈ సంఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయని కొంతమంది కేసు పక్కదారి పడుతుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అసలు వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దాడి ఎవరు చేశారు ఎందుకు చేశారు చట్ట ప్రకారంగా ప్రజలకు వివరించి ఈ సంఘటనకు బాదులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు ఏసీపిని కోరారు. జర్నలిస్ట్ కేపీపై జరిగిన దాడిని కొన్ని రాజకీయ పార్టీలు కూడా తమకు అనువుగా మలుసుకొని రాజకీయం చేయాలని కొందరు చూస్తున్నారని వాస్తవాలు వెలుగు చూస్తే ఈ కేసు లో బాధితులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

### విచారణ జరుగుతుంది న్యాయం చేస్తాం ఎసిపి లక్ష్మీనారాయణ

జర్నలిస్ట్ కేపీ కేసు విచారణలో ఉందని సీఐ విజయ్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది అన్ని సాక్షాధారాలు సేకరిస్తున్నారని తప్పకుండా నిందితులను గుర్తిస్తామని ఏసిపి లక్ష్మీనారాయణ మీడియా ప్రతినిధులకు స్పష్టం చేశారు. వినతి పత్రం స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసు విచారణలో ఉందని వాస్తవాలు తెలుసుకుంటున్నామని పూర్తి సాక్షాదారాలతో ఈ కేసును పరిశోధించి బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు మీడియాపై దాడులు జరగకుండా పోలీసులు రక్షణ కల్పిస్తారని ఇందులో ఎలాంటి సందేహం లేదని లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. పోలీసులు చేపడుతున్న విచారణకు అందరు సహకరించాల్సిన అవసరం ఉందని లక్ష్మీనారాయణ తెలిపారు. త్వరలోనే నిందితులను గుర్తిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సంజీవ్ కుమార్, లక్కాకుల రమేష్ కుమార్ మన్సూర్ అలీ ఖాన్ , నరసింహ రెడ్డి, మహా టీవీ మోయిజ్, ప్రైమ్ నైన్ ఆంజనేయులు, బిఆర్కె న్యూస్ చందు, మోయిజ్, ఇక్బాల్, కాలేద, ఆర్ టి వి సాయినాథ్ రెడ్డి, రాజ్ న్యూస్ రాకేష్, జ్యోతి మహేష్, పోలీస్ నిఘా కృష్ణ, ఎస్ బి బాలు, రవి, మల్లేష్, దర్శనం శంకర్, మేఘా శ్రీహరి, గిరిబాబు, బూర్గుల రమేష్ , జగన్, కలిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లకు స్మార్ట్ మీటర్లపై ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..! మంత్రి కీలక ప్రకటన..



సీ కే న్యూస్:ఏపీలో ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తమవుతోంది. స్మార్ట్ మీటర్ల బిగింపుతో ఎక్కువ బిల్లులు వచ్చే అవకాశం ఉందని, వాడినా వాడకపోయినా బిల్లులు పడతాయనే భావన సాధారణ ప్రజల్లో ఉంది. ఈ నేపథ్యంలో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ఇళ్లకు వస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందిని పలు చోట్ల అడ్డుకుంటున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఇవాళ విశాఖపట్నంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు మాత్రమే స్మార్ట్ మీటర్లు బిగించాలని సూచించారు. వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు బిగించేది లేదని కూడా మరోసారి స్పష్టం చేశారు.స్మార్ట్ మీటర్లపై సోషల్ మీడియాలో కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, స్మార్ట్ మీటర్ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారుల్ని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించే ముందు చెక్ మీటర్లతో ప్రజల సందేహాలు నివృతి చేయాలని మంత్రి సూచించారు. ప్రజలకు ఆమోదం లేనిదే ఏ విషయం మీద కూడా ముందుకు వెళ్లేది లేదని మరోసారి వెల్లడించారు.

మరోవైపు విద్యుత్ సరఫరాలో అవరోధాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి.. ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశించారు. ఆర్.డీ.ఎస్.ఎస్ పనులను వేగవంతం చేయాలని సీఎండీ పృథ్వీతేజను ఆదేశించారు. ఇందుకోసం స్థానిక కాంట్రాక్టర్ల సాయం తీసుకోవాలని మంత్రి సూచించారు.ఆర్.డీ.ఎస్.ఎస్ పనులు తొలిదశ పూర్తి అయితే కానీ రెండో దశకు నిధులు కోరలేమని అధికారులకు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అలాగే పీఎం సూర్యఘర్ పై కూడా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 10 వేల పీఎం సూర్యఘర్ కనెక్షన్లు అందించాలని ఆదేశించారు.

# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ..ఆకస్మిక తనిఖీలు.



- మహమ్మదాపురం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల,సుబ్లేడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ..
- ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో వసతులు,పిల్లల ఆరోగ్యం పై పరిశీలన.
- ఆశా వర్కర్లు,పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి.
- వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి.

సి కె న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు /తిరుమలాయపాలెం/జులై 29.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలంలోని మహమ్మదాపురం గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో వసతులు మరియు పిల్లల ఆరోగ్యం పై పరిశీలన చేశారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.ప్రైవేటు పాఠశాలల నుండి ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోరారు.పాఠశాలలో డ్రైనేజీ సమస్య కొరకు ఇంకుడు గుంత మంజూరు చేయాలని యం.పి.డి.ఓ. కు ఆదేశించారు. అనంతరం సుబ్లేడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు.ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అటెండెన్స్, సమయపాలన, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం చేయాలన్నారు. ముఖ్యంగా చంద్రు తండాలో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో హెల్త్ క్యాంపులు నిర్వహించి డి – వాటరింగ్ చేయాలన్నారు.

ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, ఫార్మసీ లను తనిఖీ చేసి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎంలో, ఆశా వర్కర్ల వద్ద డెంగ్యూ ర్యాపిడ్ టెస్ట్ కిట్స్ అందుబాటులో ఉండాలని సూచించారు. ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, యువతను టీం గా ఏర్పాటుచేసి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు.అనారోగ్యబారిన పడితే సిహెచ్సి, జిల్లా ఆస్పత్రులకు తరలించాలని ఆమె అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు రోజువారీగా మురుగు కాలువలలో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీధులలో దోమల నివారణకు థీమోఫాస్ స్ప్రే చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి టి.రాంబాబు, జిల్లా వైద్యాధికారి వి.సుబ్బారావు, యం.పి.డి.ఓ. యస్.కె.సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, పి.హెచ్.సి. డాక్టర్ వసుంధర, పంచాయతీ కార్యదర్శులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కేంచ్ఆర్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణీ



సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం

పల్లెర్ల గ్రామంలో కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జడ్పీ హై స్కూల్,ప్రైమరీ స్కూల్స్, అన్ని అంగన్వాడీ సెంటర్ లలో విద్యార్థులకి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులు కొప్పుల హరిదీప్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కేఎచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు నాగయ్య, మంగ శ్రీను,యాట ప్రవీణ్, యాట మల్లికార్జున్,దండు నవీన్,ఉదేశ్,శశి,హరికృష్ణ, మత్స్యగిరి, మహేష్,రాఖీ,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి పత్రం అందజేసిన ఉద్యమకారుల ఫోరం నాయకులు.

ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న సమక్షంలో

సి కె వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 29.




సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ పక్ష నేత శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు కు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయించి ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చే దిశగా ప్రయత్నం చేయాలని ఆయను ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని గత అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఆయనకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్, బత్తి రవీందర్ గౌడ్, ఐటి పాముల పుష్ప,ఎక్కల దేవి శ్రీనివాస్ ,కదిరేని స్వామి, కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు శ్రీరాములు, దండ మల్లికార్జున్, బొడిగెసుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కేహెచ్ఆర్ పుట్టినరోజు సందర్బంగా భువనగిరి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన దండు నవీన్



సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ ::అనాధ ఆశ్రమంలో పండ్లు బ్రేడ్లు పంపిణీ

ఆత్మకూర్ (ఎం) జులై 29

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భువనగిరి రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు దండు నవీన్ అనంతరం రాయిగిరిలో ఉన్న సహృదయ అనాధ ఆశ్రమం లో పండ్లు, బ్రేడ్, పంపిణీ చేశారు ఈ సందర్భంగా దండు నవీన్ మాట్లాడుతూ హరిదీప్ రెడ్డి అన్న ఆయురారోగ్యాలతో ఉండాలని రేపటి భవిష్యత్తు లో ఉన్నతమైన పదవిలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సూది మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 21లోపు మైనారిటీలు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి....

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పురందర్

సికె న్యూస్ ప్రతినిది(ఖమ్మం, జూలై –29:

గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమీషన్, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి 4 నెలల పాటు బేసిక్ ఫౌండేషన్ శిక్షణను అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్నామని, ఆగస్టు 21 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డా. బి. పురందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆఫ్ లైన్ ద్వారా డిగ్రీ పూర్తి చేసుకున్న అర్హులైన మైనార్టీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికులు) అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హత గల మైనారిటీ అభ్యర్థులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని 2వ ఫ్లోర్ ఎస్ –29 లో ఉన్న జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆగస్టు 21 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తుతో పాటు విద్యార్హతల సర్టిఫికెట్లు జతపరచాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే ..కమ్యూనిస్టు లక్ష్యం

- 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి..
- జిల్లాలోని బునాదిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, గంధమల్ల రిజర్వాయర్ పూర్తి చేయుటకై ఉద్యమాలకు సిద్ధం కావాలి
- ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిజాన్ని అంతం చేయలేరు..



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 29.** వలిగొండ లో జరిగిన సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి..

కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేపెట్టడ%శీ%తో అందులో అన్ని రాజకీయ పార్టీల ఆమోదం తెలిపిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న పార్లమెంట్లో దాని ప్రవేశ పెట్టకుండా ఆడుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.

మంగళవారం రోజున సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభ వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, పల్లా వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో సాంబశివ రావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమిత మైతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని ఆయన కొనియాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. మావోయిస్టులు అంటే ఎవరో కాదని,వారు మనవాళ్లేనని ఆపరేషన్ కగార్ పేరు తో చంపడం అటవీక న్యాయమా అని ప్రశ్నించారు. దేశంలో మావోయిస్టులను చంపుతుంటే ప్రశ్నించింది సిపిఐ మాత్రమేనని. అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి కగార్ ఆపరేషన్ ఆపాలని నిలదీసిందన్నారు. దేశంలో దోపిడీ చేసేవారు చట్టసభలలో ఉంటే ప్రజల కోసం పనిచేసేవారు అడవులలో, రోడ్లమీద ప్రజల మధ్య ఉంటే పాలకులు వీరిపై అక్రమంగా పెట్టిన కేసులతో, నిర్బంధంతో జైల్లో ఉన్నారని వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందన్నారు. భారతదేశంలో ఎప్పుడో ఒకప్పుడు కమ్యూనిస్టుల రాజ్యం వస్తుందన్నారు. వివిధ కారణాల వల్ల విడిపోయిన కమ్యూనిస్టులంతా బేషజాలాలు వదిలేసి ఒక తాటిపై వస్తే దోపిడి వర్గాల రాజ్యాన్ని కూల్చవచ్చు అన్నారు. గత పదేళ్లు రాష్ట్రంలో నియంతృత పోకడ అవలంబించిన కేసీఆర్ ను గద్దె ఎక్కనివ్వకుండా ఓడించడంలో సిపిఐ ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఆగస్టు మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులు అధిక స్థానంలో గెలుపొందాలని ప్రస్తుతం నడుస్తున్న పొత్తు ధర్మాన్ని పాటించడంతోపాటు స్థానికంగా ఉన్న రాజకీయ పరిణామాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఐ బాలాన్ని చూపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అడుగుపెట్టనివ్వకుండా ఉప ఎన్నికల్లో బిజెపి ఓడించడం జరిగిందన్నారు. ఎన్నికల పొత్తులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఉన్న ప్రధానమైన సమస్యలపై పోరాడవలసిన అవసరం కమ్యూనిస్టులకు ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలో సిపిఐ అనేక సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, నాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన మహెూత్తరమైన చరిత్ర జిల్లాకే దక్కిందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయకుంటే జిల్లాలో దిగ్బంధం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 వసంతాల జాతీయ స్థాయి ముగింపు బహిరంగ సభకు దేశం నలుమూల నుండి లక్షలాదిమంది తరలివస్తున్నారని అన్నారు.

సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం రోజురోజుకు పేట్రేగిపోతుందని అధికారం ఓట్ల కోసం బిజెపి మతోన్మాద ఎజెండా ఎంచుకొని ప్రజలకు మధ్య చిచ్చు పెట్టదు అధికారాలను కోసం పాకులాడుతుందని దేశ యువత ప్రజాస్వామ్యవాదులు ఆలోచించి బిజెపి చేసే కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దోపిడిదారులకు బడా బాబులకు ప్రభుత్వ రంగ సంస్థలను రారా దత్తం చేస్తున్న దాని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆయన అన్నారు దేశంలో కమ్యూనిస్టులకు మంచి రోజులు రాబోతున్నాయని రాబోవు రోజుల్లో కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నా రని. అసమానతలు లేని సమాజం నిర్మించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని, కమ్యూనిజానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ గత కేసిఆర్ ప్రభుత్వంలో బునాదిగాని కాలువకు పూర్తి చేయక పోవడంతో ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. చౌటుప్పల్ లాంటి ప్రాంతం కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఈ ఫార్మా కంపెనీలను రాకుండా అడ్డుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మహాసభలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నామని స్పష్టం చేశారు.

ఈ మహాసభకు బోడ సుదర్శన్, బండి జంగమ్మ, చేడే చంద్రయ్య,
అధ్యక్ష వర్గం వహించగా మాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి, బోలోగాని సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండీ ఇమ్రాన్, బచ్చనగోని గాలయ్య, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నరసయ్య, స్వాతంత్ర సమరయోధులు బత్తిని యాదగిరి, వలిగొండ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, నాయకులు పులిపలుపుల మల్లేష్, పట్టణ కార్యదర్శి సల్వార్థి రవీందర్, బాలగోని సత్యనారాయణ, అంబటి అంజయ్య, కోయగూర రా%శీ% మల్లు, సుద్దాల సాయికుమార్, బోడిగే సుదర్శన్, బోడ సునీత, మారోజు నరసింహ చారి, నార్కట్ పల్లి మచ్చగిరి, ఆంజనేయులు, బంధయ్య, యాస జనార్దన్ రెడ్డి, సలిగంజి కృష్ణ కుమార్, కట్ల యాదగిరి, చొప్పరి వెంకటేశం పాల్గొన్నారు.

# సింగరేణి సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో సింఎండి బలరాం జన్మదిన వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / మణుగూరు ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 29,**సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పర్యావరణ ప్రేమికులు ఎన్ బలరాం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో మణుగూరు అశ్వాపురంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సేవా సమితి, సేవా సభ్యులు యస్ డి నా సర్ పాషా,జమీల దంపతుల కుమారుడు హుమాయున్ లాహ్యా దంపతుల ఆధ్వర్యంలో అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి క్వింటా బియ్యం, సహ పంక్తి భోజనాలు ఏర్పాటు చేయగా సేవా కార్యదర్శి షేక్ షా రవూఫ్ దంపతులు ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కేక్ కటింగ్ కారిక్రమం నిర్వహించారు. అనంతరం వృద్ధాశ్రమం ఆవరణలో సేవా సమితి సభ్యులు వృద్ధులతో కలిసి పండ్ల మొక్కలు నాటారు,
శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. మొక్కల ప్రాధాన్యతను వివరిస్తూ శ్రీ విద్యాభ్యాస పాఠశాల విద్యార్థులు చక్కని ప్లే కార్డ్స్ ప్రదర్శించారు అనంతరం విద్యార్థులతో కలిసి సేవా సమితి సభ్యులు పాఠశాల ఆవరణలో పండ్ల మొక్కల నాటారు ఈ సందర్భంగా ఏరియా సింగరేణి సేవా కార్యదర్శి షేక్ షాకీరా రవూఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థకు ఎండీనీ అనే గర్వం లేకుండా సింగరేణి కార్మిక కుటుంబాలతో మమేకమై సింగరేణి సంస్థ పురోగతికి పాటుపడుతున్న సిఎండి బలరాం పర్యావరణ ప్రేమికులుగా ఎంతో గుర్తింపు పొందారన్నారు. ధనం మూలం ఇదం జగత్ నిన్నటి మాట అయితే పచ్చదనం మూలం మిదం జగత్ నేటి బలరాం మాట అనే విధంగా పచ్చదనం పెంపుకై ఆయన చేస్తున్న కృషిని వారు అభినందించారు అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులు బాల వెలుగు చిన్నారులు సేవా సమితి సభ్యులు సేవ సభ్యులు బలరాం గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో ఆహ్వాదకర వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం లో సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, జమీలా బేగం, షాకీరాబేగం ,పులి శెట్టి సంధ్య, సామాజిక కార్యకర్త బౌద్ధమత అభిమాని అంగోత్ మంగీలాల్,సామాజిక సేవకులు కర్నే బాబురావు, ఉప్పల శివరామకృష్ణ, వృద్ధాశ్రమం నిర్వాహకులు షహనాజ్, మహరాజ్ దంపతులు, బాల వెలుగు నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, సుహాసిని దేవి, చంద్రకళ, పాయం కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పిఓ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 29,**
వర్షాకాలంలో ఆదివాసి గిరిజన గ్రామాలలో వైరల్ ఫీవర్ డెంగు మరియు మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి అన్ని రకాల టెస్టులు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.
మంగళవారం భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్య శాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి లేబరేటరీ, ఆపరేషన్ థియేటర్, గర్భిణీ స్త్రీల కాన్పుల గది, కంటి ఆపరేషన్ల వార్డు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ గది మరియు రికార్డులను పరిశీలించారు. గిరిజనులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలనుండి వివిధ రకాల జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి గిరిజనులు వస్తూ ఉంటారని, వారికి సరైన వైద్యం చేసి మందులు అందజేయాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా వారి గ్రామాల నుండి అంబులెన్స్ లో తీసుకొని రావాలని, డెలివరీ అయ్యే వరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నది లేనిది పరిశీలించి, తల్లితో పాటు బిడ్డ కూడా సక్రమంగా వైద్య చికిత్సలు చేయాలని అన్నారు. పీహెచ్సీ పరిధిలో పనిచేసే సిబ్బంది గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రత్తలు తీసుకొని వారికి నెలసరి చికిత్సలు ఏ విధంగా తీసుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను ఆస్పత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలు సమయానుకూలంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీ మరియు వార్డులలో ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తనకు సమర్పించాలని ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణకు సూచించారు.
అంతకుముందు ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీ పక్కన గల గిరిజన మహిళ ఆరోగ్య కార్యకర్తల శిక్షణా కేంద్రాన్ని సందర్శించి, శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా కరెంటు మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు, బాత్రూంలు, డోర్లు వారికి సౌకర్యంలా ఉండేలా మరమ్మత్తులు చేయించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఏటీడీఓ అశోక్ కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ చైతన్య, టి ఏ శ్రీనివాస్, హెచ్ ఈ వోలు కృష్ణయ్య, లింగా నాయక్, శిక్షణ కేంద్రం ట్యూటర్లు లక్ష్మి, పావని, వార్డెన్ సుశీల, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాల వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి.

- విద్యాలయాల సమయానికి బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.
- బడి బస్సులను పునఃప్రారంభించాలి. బి పి డి ఎస్ యు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జూలై 29,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం మొదలుకొని వివిధ మండలాలలో విద్యాలయాల వద్ద బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని, విద్యాలయాల సమయాను గుణంగా విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, బడి బస్సులను తిరిగి ప్రారంభించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్సు డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, రామచంద్ర డిగ్రీ మరియు పీజీ కళాశాలలు అదేవిధంగా పలు ప్రైవేటు విద్యా సంస్థలు అనేకం ఉన్నాయి. ఇంటి వద్ద పరిస్థితితుల రిత్యా పేద విద్యార్థులు రవాణా సౌకర్యం పెరగడం తో ఎక్కువ మంది విద్యార్థులు గ్రామాల నుండి విద్యా సంస్థలకు హాజరవుతున్నారు. పట్టణంలోని రామచంద్ర డిగ్రీ కళాశాల పట్టణ చివరలో ఉన్నందున పలు సంక్షేమ హాస్టల్స్ కొత్తగూడెం పట్టణ ఇటు చివరన ఉన్నందువల్ల హాస్టల్ విద్యార్థులు కూడా బస్సు సౌకర్యాన్ని వినియోగించు కుంటున్నారు. ఇదే విధంగా పలు మండల కేంద్రాల లో కూడా డిగ్రీ, ఇంటర్ కళాశాలలు గ్రామాల చివర ఉన్నాయి. కేవలం బస్టాప్ ల వద్ద మాత్రమే బస్సును ఆపటం వలన విద్యార్థులు ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. అతికొద్ది బస్సులు మాత్రమే విద్యాలయాల వద్ద ఎప్పుడో ఒకసారి ఆపుతున్నారు. కేవలం కొత్తగూడెం ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు మాత్రమే బస్సు సౌకర్యం ఉన్నది. ఈ సందర్భంలోనే గతంలో నడిపిన బడి బస్సు తిరిగి ప్రారంభించాలని, విద్యాసంస్థల సమయాను కూలంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు వి. భార్గవ్, కె.నిఖిల్, వి. నవదీష్, సన్నీ, యశ్వంత్, వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామ దరఖాస్తుదారులకు.. పట్ట పాస్ పుస్తకాలు అందజేయాలి.

**న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్.**

**సి కె న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు/ తిరుమలాయపాలెం/జులై 29.** తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పాల్గొని మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత భూముల క్రమబద్దీకరణ పేరుతో సాదాబైనామాలో లక్షల దరఖాస్తులు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని ఆ దరఖాస్తులను గత ప్రభుత్వం పరిశీలన చేయటంలో విఫలమైనదని నేడు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరు మార్చి భూభారతి పేరుతో భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పి మాటలకే పరిమితం అయ్యారన్నారు.వందల కొలది రైతులు మండలంలో




సాదాబైనామాలో దరఖాస్తులు చేసుకొని రైతాంగం ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని,ఎప్పుడు క్రమబద్ధీకరణ జరుగుతుందో తెలియని ఆందోళనలో రైతులు ఉన్నారని తక్షణమే ఆ దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో అందరికీ పట్టా పాస్ పుస్తకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి.



**సిపిఐఎం 14 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారికి వినతి పత్రం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 29,**వర్షాలు పడుతున్న నేపథ్యంలో పట్టణ వ్యాప్తంగా అపరిశుభ్రత ఉన్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అధికారులు వెంటనే స్పందించి పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఐఎం 14 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ప్రత్యేక అధికారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు మాట్లాడుతూ అశోక్ నగర్ కొత్త కాలనీలో కాలువ తీరిక సుమారు ఆరు నెలలు అవుతుందని కాలనీ మొత్తం ఎక్కడపడితే అక్కడ పిచ్చి మొక్కలు అరణ్యాన్ని తలపించే విధంగా పెరిగిపోయాయని అన్నారు. కాలనీవ్యాప్తంగా ఇంటికో మనిషి జ్వరంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొత్త కాలనీలో వెంటనే పంచాయతీ అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టాలని లేనిపక్షంలో జ్వర పీడితులు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాశుద్ధ్య సమస్యలపై ఎన్నిసార్లు గ్రామపంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారి ఉన్న నేపథ్యంలో వెంటనే కొత్త కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించామని సుమారు 600 కుటుంబాలు ఈ సర్వేలో పాల్గొనగా ప్రతి ఒక్కరు కూడా పారిశుద్ధ్య పనుల పైనే ఆవేదన వ్యక్తం చేశారని దీన్ని అధికారులు గుర్తించి వెంటనే కొత్త కాలనీలో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారేల్లి సంతోష్ కుమార్ శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ లంబురవణ అరవ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కూటమి ప్రభుత్వ టీచర్లు, సచివాలయ సిబ్బందికి పీ4 షాకులు

**సీ కే న్యూస్,శ్రీకాకుళం జిల్లా.జూలై 29,**
ఏపీలో కూటమి సర్కార్ తాజాగా పీ4 పథకాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. పేదరికం లేని రాష్ట్రాన్ని సృష్టించబోతున్నాంటూ సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన ఈ పథకం అమలుకు ఇప్పుడు ఎక్కడిక్కడ టార్గెట్లు ఇచ్చేస్తున్నారు. దీంతో అధికారులు దీని అమలు కోసం పరుగులు తీస్తున్నారు. ఇందులో భాగమైన అందరితో పరుగులు తీయిస్తున్నారు. ఇదే క్రమంలో పీ4 పథకంలో భాగస్వాములు కావాలంటూ టీచర్లు, సచివాలయ సిబ్బందికి సైతం టార్గెట్లు పెట్టడంతో వారు గగ్గోలు పెడుతున్నారు. రాష్ట్రంలో పేద కుటుంబాలకు (బంగారు కుటుంబాలు) కనీస వసతులు కల్పించేందుకు ముందుకొచ్చే వారి కోసం ప్రభుత్వం తీవ్రంగా గాలిస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇప్పటికే పలువురు పారిశ్రామికవేత్తలు, ఉన్నత వర్గాల వారిని సంప్రదించి ఒప్పించే ప్రయత్నం చేస్తోంది. దీనికి వారి నుంచి మంచి స్పందనే వస్తుంది. అయితే ఇక్కడ రాష్ట్రమంతా పేదల్ని వెతికి వెతికి మరీ వారిని పేదరికం నుంచి గట్టెక్కించేందుకు చేస్తున్న ఈ భారీ ప్రయత్నంలో అల్పాదాయ వర్గాల్ని భాగస్వాములు కావాలని కోరుతుండటం, అందుకు టార్గెట్లు పెట్టడం కొత్త సమస్యలు సృష్టిస్తుంది.

రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, టీచర్లు, ఇతర ఉద్యోగుల్ని పీ4 పథకంలో భాగస్వాములు కావాలని అధికారుల నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో వారు అల్పాదాయం కలిగిన తాము ఇంకొకరిని ఆదుకునే పరిస్థితుల్లో లేమంటూ చేతులెత్తేస్తున్నారు. ముఖ్యంగా నెలకు 30 వేలకు కాస్త అటు ఇటుగా జీతం పొందుతున్న సచివాలయ సిబ్బంది, అంతకంటే తక్కువ వేతనాలు తీసుకుంటున్న టీచర్లను సైతం పీ4లో భాగస్వాములై పేద కుటుంబాల్ని దత్తత తీసుకోవాలని ఒత్తిడి తెస్తుండటం వారికి సంకటంగా మారింది.

ఇప్పటికే చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న అల్పాదాయ ఉద్యోగులు బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకునే విషయంలో ముందుకు రాలేని పరిస్థితి ఉంది. అలాగని ఉన్నతాధికారుల ఆదేశాల్ని ధిక్కరిస్తే ఉద్యోగాలకే ముప్పు వస్తుంది. దీంతో ఏం చేయాలో తెలియక మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ సంఘాల నేతల్ని వారు ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటికే సకాలంలో డీఏలు, పీఆర్సీ, ఐఆర్ సహా ఏ ప్రయోజనాలు ఇవ్వడం లేదని గగ్గోలు పెడుతున్నారు. ఇలాంటి సమయంలో టీచర్లు, సచివాలయ సిబ్బందిని ఇలా బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకోవాల్సిందేనని టార్గెట్ పెట్టడం సరికాదనే వాదనను ఉద్యోగ సంఘాలు వినిపిస్తున్నాయి.

# తేనెటీగల పెంపకం ఒక లాభదాయక వృత్తి మాత్రమే కాదు.. పర్యావరణ హితం.

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్.
- 100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు తేనెటీగల పెంపకం కిట్లను పంపిణీ
- కార్యక్రమంలో అతిధులుగా పాల్గొన్న కొత్తగూడెం జిల్లా కలెక్టర్, సింగరేణి డైరెక్టర్ పా, ఇతర డైరెక్టర్లు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 29,**తేనెటీగల పెంపకం ఒక లాభసాటి వృత్తి మాత్రమే కాక పర్యావరణకు మేలు చేసే ఒక మంచి కార్యక్రమ మని, 100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు ఈ వృత్తిలో ఉచిత శిక్షణ ఇచ్చి, కిట్లను కూడా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.

కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో మంగళవారం జరిగిన తేనెటీగల పెంపకం కిట్ల పంపిణీ సభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి సంస్థ కోట్లాది రూపాయల వ్యయంతో అనేక నిర్మాణాల ను సమీప గ్రామాల్లో చేపడుతుందని, అలాగే స్థానికుల ఉపాధి అవకాశాలు పెంచడం కోసం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో ఉచితంగా అందిస్తోందన్నారు. తేనెటీగల వంటి కీటకాలు మొక్కలపై తిరుగుతూ పరాగ సంపర్కానికి ప్రోది చేస్తాయని, తద్వారా వివిధ రకాల పంటలు బాగా పండుతాయన్నారు. కనుక ఇది పర్యావరణకు, పంటలకు మేలు చేసే వృత్తి అని పేర్కొన్నారు. పంటలకు సమీపంలో వీటి పెంపకం చేపడితే మరింత లాభదాయకంగా ఉంటుందన్నారు..

ఖర్చుకు వెనకాడకుండా 100 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ అందించాలని, కంపెనీ అందించిన తేనె తొట్టెల కిట్లతో పెద్ద ఎత్తున తేనె ఉత్పత్తి చేయాలని, మార్కెట్లో తేనెకు ఉన్న గిరాకితో లాభాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాని కి అధ్యక్షత వహించిన డైరెక్టర్ పా గౌతమ్ పోట్రు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సమీప ప్రాంత అభివృద్ధికి, ప్రజల జీవనోపాధికి తీసుకుంటున్న చర్యలు అద్భుతమని, కంపెనీ అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్ మాట్లాడుతూ తేనెటీగల పై మహిళలకు ప్రత్యేక ఉపాధి అవకాశ శిక్షణ ఇచ్చిన సింగరేణికి అభినందనలు తెలిపారు. తేనెటీగలకు అనువైన తగు పంటలను కూడా చేపట్టాలని, మునగ, వేప, కూరగాయల వంటివి కూడా సాగు చేయడం మరింత మేలు కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలకు తేనెటీగల పెంపకం బాక్సులను, రక్షణ శిరస్త్రాణాలను, చేతి తొడుగులను ఇంకా ఇతర పరికరాలను అతిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు, గుర్తింపు సంఘం (ఏ ఐ టిం యూ సి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా.

- వైభవంగా ముగిసిన జిల్లా మహాసభలు
- సభల్లో పలు తీర్మాణాలు ఆమోదం
- ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోవాలి
- స్థానిక ఎన్నికల్లో ఐక్యంగా ముందుకు సాగుదాం
- బలమైన కేంద్రాల్లో సత్తాచాటుదాం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 29,**
కొత్తగూడెం : ప్రజా సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రధాన ఎజెండా అని, ఆ సమస్యల పరిష్కారం కోసం ఎందాకైనా, ఎవ్వరితోనైనా పోరాటం చేసేందుకు సిద్ధం అని ఆ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తెలిపారు. మంగళవారం శేషగిరి భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంగా ఈనెల 26,27 తేదీల్లో సిపిఐ జిల్లా 3వ మహాసభలు అత్యంత ఘనంగా జరిగాయని, ఆ మహాసభల్లో 30 మందితో జిల్లా కార్యవర్గాన్ని, 79 మందితో కౌన్సిల్ ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. మహాసభల కంటే ముందే 22 రెవెన్యూ మండలాలు, 3 మున్సిపాలిటీలు, 1 నగరపాలక సంస్థ పరిధిలో 713 గ్రామశాఖల మహాసభలు జరిపామని, జిల్లా వ్యాప్తంగా సిపిఐలో 13474 మంది శాశ్వత ప్రాథమిక సభ్యత్వం కలిగిన వారు ఉన్నట్లు జాతీయ నాయకత్వ సూచనల మేరకు కమిటీలో 10 శాతం యువతకు, మరో 10 శాతం మహిలకు ప్రాధాన్యత కల్పించామని, మహాసభ వేదికగా 49 తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఇందులో ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నదీ జలాలు జిల్లాలోని ప్రతీ ఎకరాకు అందించాలని, కొత్తగూడెం, ఇల్లెందుల్లో ఓపెన్ కాస్టు బొగ్గు గనులను తక్షణమే ప్రారంభించాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో కళాక్షేత్రాలు నిర్మించాలని, నూతన విద్యావిధానాన్ని ఉపసంహరించు కోవాలని, విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తూ బకాయిలు విడుదల చేయాలని, ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయితీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని, పేదల సాగులో ఉన్న మిగులు పోడు భూములకు పట్టాలివ్వాలని, జాతీయ ఉపాధిహామీ పథకంలో 200 పనిదినాలు, రోజుకు రూ.600 చెల్లించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, జర్నలిస్టులు, అడ్వకేట్లకు నామినల్ ధరకే ఇండ్ల స్థలాలు అందించి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, స్వామినాధన్ కమీషన్ మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మహిళలకు విద్యా, వైద్య రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, మహిళ రక్షణ చట్టాలు, సంక్షేమ చట్టాలు అమలు చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తెలంగాణ ఉద్యమ కారులకు 200 గజాల ఇల్లు, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరీ చేయాలని, అశ్వారావుపేట కేంద్రంగా రెవెన్యూ డివిజన్, ఆర్టీసి డిపో, హార్టీకల్చర్ యూనివర్సిటి, పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని, పాల్వంచ కేంద్రంగా ఎరువుల కర్మాగారం, కేటిపిఎస్లో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, భద్రాచలం గోదావరి కరకట్ట నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేసి వరద ముంపు నుండి గ్రామీణ ప్రాంతాలకు రక్షణ కల్పించాలనే తిర్మాణాలతో పాటు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నూతన నాయకత్వం ముందుకు సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలుపుకోవాలని, హామీల అమలు కాకుంటే ప్రశ్నించేందుకు, వాటి సాధనకు వెనుకడుగు వేసేది లేదన్నారు. జిల్లాలో సిపిఐ బలమైన నిర్మాణాన్ని కలిగిఉందని, సభ్యత్వం కలిగి వారే కాకుండా ర్యాలీలు, సభల్లో 40 నుండి 50వేల మంది పాల్గొంటున్నారని చెప్పారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా ఎర్రజెండా రెపరెపలాడాలని, క్రిందిస్థాయి నుండి పార్టీ సంస్థగత నిర్మాణం మరింత బలంగా మారాలాని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, అసెంబ్లీ ఎన్నికల ఒప్పందంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఐఖ్యంగా పనిచేద్దామని, బలమైన స్థానాల్లో గతంలో మాదిరిగానే మన సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్టి సలీం, మున్నా లక్ష్మీ కుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, భూక్య దస్రు, వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, అడుసుమిల్లి సాయిబాబు, మువ్వా వెంకటేశ్వరరావు, కందుల భాస్కర్, బి వీరస్వామి, ఉప్పుశెట్టి రాహూల్, ఎస్ కే ఫహీమ్, అడ్డగర్ల తాతాజీతోపాటు కౌన్సిల్ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సింగరేణి సి అండ్ ఎండీ ఎస్. బలరామ్ జన్మదిన వేడుకలు.

పురస్కరించుకొని సి ఎం ఓ ఏ ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 29,**సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్, జన్మదినాన్ని పురస్కరించుకొని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో తలసీమియాతో బాధపడుతున్న పిల్లల కోసం మణుగూరు ఏరియా ఆసుపత్రి లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ దుర్గం రామచందర్ ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి సి అండ్ ఎండి ఎన్. బలరామ్ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధికారులు ఉద్యోగులు, 111 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. సింగరేణి చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ జన్మదిన సందర్భంగా సిఎంవోఏఐ ( కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్) రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అభినందించారు. ప్రధానంగా తలసీమియాతో ఎంతోమంది పిల్లలు బాధపడుతున్నారని వారికి నిత్యం రక్తం అవసరమవుతుందని పేర్కొన్నారు. ఈరోజు నిర్వహించిన రక్తదాన శిబిరం వారికి ఎంతో మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. సింగరేణికి గడ్డు పరిస్థితులు ఉన్నప్పటికీ మన సి అండ్ ఎండి శ్రీ ఎన్. బలరామ్ గారి సారధ్యంలో సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కేవలం బొగ్గు మీద ఆధారపడుకుండా ఇతర రంగాల వైపు వెళ్ళే దిశగా అడుగులు వేస్తున్నారని, ఇది రాబోయే కాలానికి సింగరేణి కి ఎంతో మేలు చేస్తుందని స్పష్టం చేశారు.

అనంతరం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ... చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ జన్మదిన సందర్భంగా ఒక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాన్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ఒక ఉన్నత స్థానం పదవిలో ఉండి కూడా స్వయంగా తానే పార పట్టుకుని 20 వేల మొక్కలు నాటిన అధికారి భారత దేశంలో ఎవరు ఉండరు అది కేవలం బలరామ్ కి మాత్రమే సాధ్యమైందని కొనియాడారు. గత ఏడాది బలరాం సారథ్యం లో అద్భుతమైన ప్రగతిని సాధించామని అలాగే ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం బి శ్రీనివాస్ దారి , ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్ , ప్రాజెక్ట్ అధికారి మణుగూరు ఓసీ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ అధికారి కొండాపురం గని వీరభద్ర రావు, ఏఎస్ఓ వెంకట రామారావు, ఏజీఎం. ( ఐ ఈ డి) సిహెచ్ రాంబాబు, డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ , సీఎంఓ ఏఐ జనరల్ సెక్రటరీ మదన్ నాయక్ , డిజిఎం ఫైనాన్స్ ఎమ్ అనురాధ, డీ సీఎంఓ జ్యోతిర్మయి , డా. శేషగిరి, డా. సురేష్, డా.రమణయ్య , డా. ఇన్నయ్య , ఇతర వైద్యాధికారులు, డిజిఎం సివిల్ జి శివప్రసాద్ , ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ , ఐఎన్టియుసీ వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణంరాజు , సిఫ్టీ అధికారి అండ్ గౌరవ అధ్యకుడు భరోసా వెల్ఫేర్ సొసైటీ పీకే ఓసి లింగ బాబు, సంక్షేమ అధికారి వంశీ , ఏరియా ఆసుపత్రి సిబ్బంది. తలసిమియా అండ్ సికిల్ సొసైటీ ఖమ్మం డాక్టర్ రాజ్ కుమార్ , ఆర్గనైజర్ నరేశ్, భరోసా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఎం డి. అమీనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# అమరవాది బాలసాహిత్య పురస్కార గ్రహీత కు ఆత్మీయ సన్మానం



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** వాజేడు మండల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు ఉపన్యాసకుడు, రచయిత, డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు ఇటీవల అమరవాది బాల సాహితీ పురస్కారం పొందిన సందర్భంగా మంగళవారం కళాశాల ప్రధాన ఆచార్యుడు కె. విజయ కుమార్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సన్మానసభలో శ్రీనివాసరాజు సాహితీ కృషిని, కళాశాలకు చేస్తున్న సేవలను అభినందిస్తూ మారుమూల ప్రాంతంలో ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకొని అటు ఉద్యోగరీత్యా ఇటు రచయితగా.. ఉన్నత శిఖరాలు చేరుకోవడం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మార్గదర్శకం మాత్రమే కాక కళాశాలకు గర్వకారణం అని అన్నారు, ఈ సభలో
ఉపన్యాసకులు శ్రీనయ్య, అవంతి, నర్సింగరావు, ఆదిలక్ష్మి కె.రాజు, బి. రాజు, కుమారస్వామి, రాజ్ కుమార్, కాంతయ్య, కృష్ణవేణి, వెంకట రామకృష్ణ, సోమేష్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ల హిల్స్ లతో పాడవుతున్న కేతినేని థియేటర్ రోడ్డు..



**తల్లాడ జులై 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
కోట్లాది రూపాయలతో నిర్మించిన రోడ్డు ట్రాక్టర్ల హిల్స్ లతో ధ్వంసం అయిపోతుంది. తల్లాడ కేతినేని థియేటర్ నుండి అన్నారుగూడెం వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మించారు. ఖరీఫ్ పంటలు సాగు చేస్తున్న రైతులు తమ పొలాలను దుక్కులు దున్నుకునేందుకు ట్రాక్టర్లతో పనులు చేయించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు హిల్స్ లను రోడ్డుపై నడపకుండా వేరే ట్రాక్టర్ సహాయంతో తీసుకుపోవాల్సి ఉండగా అలా కాకుండా హిల్సులను రోడ్డుపై తీసుకెళు _న్నారు. దీంతో కోట్లాది రూపాయలుతో నిర్మించిన రోడ్డు పాడవుతుంది. చట్ట ప్రకారం హిల్స్ లను రోడ్లపై నడిపితే జరిమానా కేసులు నమోదు చేస్తారన్న విషయం తెలిసి కూడా కొందరు అత్యుత్సాహంతో వాహనాలను నడుపుతున్నారు. హిల్స్ లతో వెళ్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, ట్రాక్టర్లను సీజ్ చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ఆయిల్ పామ్ సాగు తో రైతులకు అధిక లాభాలు.

**ఖమ్మం జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్.**

**సి కె న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు, తిరుమలాయపాలెం, జులై 29.**ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఖమ్మం జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ పేర్కొన్నారు. మంగళవారం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో రైతు దొండేటి నిర్మల్ రావు, రావూరి హారిక, రావూరి రాజుకు సంబంధించిన ఆయిల్ పామ్ తోటను సందర్శించి, రైతు తన 11 ఎకరాలలో తోటలో 39 టన్నుల దిగుబడి సాధించినారని, ఇది కేవలం 3 సంవత్సరాల తోటలో సాధించిన దిగుబడి అని రైతులను అభినందిచారు. ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని,కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని, చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని,మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. పంట ధరను రాష్ట్ర ప్రభుత్వమే ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల నుంచి నూనె రికవరీ పర్సంటేజ్ ప్రకారం నిర్ణయిస్తుందని అన్నారు.

ప్రభుత్వం 193 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున ఇస్తుంది. ఆయిల్ పామ్ పంటకు ఎస్సీ, ఎస్టీ లకు 100 శాతం, బిసి లకు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం,ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది.

ఈ విధంగా, ఆయిల్ పామ్ మొక్కలకు, తోట నిర్వహణ ఖర్చులకు నాలుగు సంవత్సరాల వరకు మరియు డ్రిప్ ఇరిగేషన్ కు, ఒక ఎకరానికి 50,918 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి అపర్ణ, గోద్రెజ్ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ బత్తుల లక్ష్మణరావు, రైతు దొండేటి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు స్వాగతం పలికిన తల్లాడ అధ్యక్షులు చల్లా నాగులు..



**తల్లాడ జులై 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం నుండి భద్రాచలం రాములోరిని దర్శించుకునేందుకు వెళ్తున్న ఆయన తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయనకు ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు స్వాగతం పలికి శాలువాలు పూలమాలలతో సన్మానించారు . ఈ సందర్భంగా రింగ్ రోడ్డు సెంటర్లో ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్న మాజీ ప్రధాని వాజ్పేయి విగ్రహ నిర్మాణం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలలింగేశ్వరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, ప్రధాన కార్యదర్శిలు రాయల రమేష్, పెరిక కిరణ్, నాయకులు పులి వెంకటేశ్వరరావు, మల్లేడి వెంకటేశ్వరరావు, యద్దనపూడి శ్రీనివాసరావు, గొల్లమందల నరేష్, చౌడా నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్లాట్లు బేస్మెంట్లలను అక్రమంగా ప్రైవేటు కంపెనీతో కూల్చివేస్తున్న ప్రభుత్వం

- గగ్గోలు పెడుతున్న భాదితులు



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మం. రఘునాథపాలెం సర్వే నెం.218 నందు ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను బై బ్యాక్ తీసుకోవాలన్న ప్రభుత్వం కుట్రలో భాగంగా యస్ యస్ ఆర్ కన్స్ట్రక్షన్ వారితో అక్రమంగా జె సి బి తో కూల్చివేయడం జరిగింది.నిన్న రఘునాథపాలెం సర్వే నంబర్ 218 లో 725 ప్లాట్స్ 2018 లో ఇచ్చినారు.వాటిని యస్ యస్ ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీ వారు వచ్చి ముందస్తు సమాచారం ఇవ్వకుండా బేస్మెంట్ లను కూల్చేసినారు.

అదేమని అడుగగా సదరు తహసీల్దార్,ఆర్ డి ఓ, ప్రభుత్వం వారు పర్మిషన్ ఇచ్చినారు అన్నారు. జీవో ఆర్డర్ కాపీ పత్రాలు చూపించమని అడిగినాము.వారు చూపించకపోగా వెళ్ళిపొండి అని తిరిగి మా మీద పోలీసులకు చెప్పి బెదిరించారు.

ఆర్ డి ఓ ని కలిస్తే వారు మీ ప్లాట్స్ లేవు, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి తీసుకున్నారు.అని చెప్పినారు.

2009 లో కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో ఇండ్ల పట్టాలు ఇచ్చారని,తరువాత 2018 నందు తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్టాలను మార్చి తెలంగాణ ప్రభుత్వం పేరుతో 725 మందికి ఒక్కొక్కరికి 75 గజముల చొప్పున ఇండ్ల స్థలాన్ని కేటాయించి పట్టాలు ఇచ్చారని అన్నారు.అట్టి స్థలములలో ప్రభుత్వం వారు ఎటువంటి సౌకర్యములు కల్పించనప్పటికీ స్వంత ఖర్చులతో నీటి ట్యాంకర్ల ద్వారా నీరు కొనుగోలు చేసుకొని బేస్మెంట్లు నిర్మాణము చేసుకున్నారని అన్నారు.ఒక్కొక్క ఫ్లాట్కి ఆ రోజులలోనే సుమారుగా 70,000/- నుండి 1,00,000/- రూపాయలు ఖర్చు చేసి కట్టుకున్నారన్నారు.కానీ ఇటీవల కాలంలో నాగ్ పూర్ - అమరావతి నేషనల్ హైవే ఇదే ఫ్లాట్స్ మధ్య నుండి వెళుతుందని ఫ్లాట్స్ నందు సర్వే చేసినారు.అట్టి ఫ్లాట్లలో 261 ఫ్లాట్స్ రోడ్డు కి పోయినవని సర్వే చేసినారు.బాధితులు అందరు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి మరియు తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి, ఆర్.డి.ఓ.కి,రఘునాథపాలెం తహశీల్దార్ కి, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారికి కలిసి ప్లాట్స్ నుండి రోడ్ అలైన్మెంట్ మార్చాలని విన్నవించుకున్నారన్నారు. అధికారులు రోడ్ క్రింద పోయిన ఫ్లాట్స్ వారికి కూడా న్యాయం చేస్తామని,తగిన నష్టపరిహారం ఇవ్వడం లేదా మరో చోట ఇండ్ల స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు కేటాయిస్తామని చెప్పారని అన్నారు. మిగిలిన ఫ్లాట్స్ నందు ఇండ్ల నిర్మాణము చేసుకొనుటకు ఎటువంటి ఆటంకము లేదని చెప్పినారు.తరువాత ఇండ్ల పట్టాలు ఇచ్చిన స్థలాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి 30 ఎకరాల స్థల సేకరణలో భాగంగా మళ్ళీ ఇదే ప్లాట్స్ లో స్థలం కేటాయించారని అన్నారు.ఈ విషయం తెలుసుకొని బాధితులు అధికారులను వివరణ కోరగా మీకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు ప్రభుత్వం బై బ్యాక్ తీసుకుందని,అక్కడ ఎవ్వరికి ఇండ్ల స్థలాలు లేవని అన్నారు. మంత్రి,జిల్లా కలెక్టర్ బాధితులకు ఇంటి నిర్మాణము చేసుకోండని చెప్పినా అనుమతి ఇవ్వకుండా అధికారులు ఆఫీసుల చుట్టూ త్రిప్పుచున్నారని అన్నారు.చివరికి ప్రభుత్వం మరియు అధికారుల మధ్య సమన్వయ లోపం వలన 725 మంది కుటుంబాలు అంటే సుమారుగా 3000 మంది భవితవ్యం ప్రశ్నార్థకమైనదని అన్నారు.

ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొరకు తీసుకున్నామని చెబుతున్న పేదల ఇండ్ల స్థలాలే దొరికినాయా అని బాధితులు గగ్గోలు పెట్టినారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ బాధితులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ ఆత్మకూరు (ఎం), జూలై 29**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి కొప్పుల హరిదీప్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లోడి రాజు, నాగయ్య,యాట వెంకటేష్,వెంకట్ రెడ్డి, లోడి రాజు, మంగ శ్రీను,సురేందర్,నర్సిరెడ్డి,ముత్తయ్య, స్వామి,లేనిన్,శ్రీశైలం, యాట ప్రవీణ్, నవీన్ రెడ్డి, సత్తిరెడ్డి,యాట మల్లికార్జున్,దండు నవీన్,ఉదేశ్,శశి,హరికృష్ణ, మత్యగిరి, మహేష్,రాఖీ,ముజీబ్,భాను, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు, అశ్వరావుపేట ఏరియా ఆసుపత్రుల లో అందుబాటులో కి రానున్న రక్త నిల్వ కేంద్రాలు.

- ఆయా ఆసుపత్రులకి అందిన అనుమతి పత్రాలు.
- రక్తం కోసం దూరప్రాంతాలకు వెళ్ళే దుస్థితి నుండి విముక్తి.
- స్థానిక శాసనసభ్యుల సూచన మేరకు ప్రత్యేక కృషి చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్,డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు.
- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమన్వయం తో అనుమతులను సాధించిన వైద్య సిబ్బంది.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 29,**
జిల్లాలో కేవలం కొత్తగూడెం భద్రాచలం లో మాత్రమే రక్త నిధి కేంద్రాలు ఉండగా ఇప్పుడు నూతనంగా అశ్వారావుపేట ,మణుగూర్ ఏరియా ఆసుపత్రులలో సైతం రక్త నిల్వ కేంద్రాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాటికి సంబంధించిన లైసెన్స్ కూడా ఆయా ఆసుపత్రులకు లభించింది. అతి త్వరలో ఎల్లందు లో సైతం రక్త నిల్వ కేంద్రం సేవలు రానున్నది.
ప్రస్తుతం గర్భిణి స్త్రీలు, సికిల్ సెల్ అనేమియా, తలసేమియా, ఇతర రక్త హీనత తో ప్రతి నెల రక్తం ఎక్కించుకోవాల్సిన వారికి,రోడ్డు ప్రమాదాలు వంటి సందర్భం లో రక్తం కోసం మణుగూరు, అశ్వరావుపేట ఎల్లందు నుండి సమీపంలో కొత్తగూడెం , భద్రాచలం ,సత్తుపల్లి లేదా పాల్వంచ వెళ్ళవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు అశ్వారావు పేట, మణుగూరు ఏరియా ఆసుపత్రుల లోనే రక్తం అందుబాటులో ఉంటుంది. తద్వారా ఎమర్జెన్సీ సమయంలో తక్షణ చికిత్స అందుతుంది. గోల్డెన్ హవర్ లో చికిత్స ఇచ్చి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది.
2023 లో మంజూరైన ఇల్లందు , మణుగురు, అశ్వరావుపేట ఆసుపత్రుల రక్త నిల్వ కేంద్రాలు కొన్ని సాంకేతిక సమస్యలు వల్ల ప్రారంభానికి నోచుకోలేదు. ఈ సమస్యని స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రత్యేక చొరవ చూపి డ్రగ్ ఇన్స్పెక్టర్ కి ఆదేశాలివ్వగా మంగళవారం అనుమతి పత్రాలు మంజూరు చేశారు.

## కొత్తగూడెం ఏరియా జికేఓసి లో వన మహోత్సవము.




- పాల్గొన్న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం.
- 225 మొక్కలు నాటి నేటికీ 20వేల మొక్కలు పూర్తి.
- 20వేల మొక్కలు నాటి విశ్వగురు వరల్డ్ రికార్డులో చోటు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 29,** సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా 2025 జులై 29 మంగళవారంన కొత్తగూడెం ఏరియా లోని జికేఓసిలో గల డంప్ యార్డ్ పై వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం పాల్గొన్నారు. ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు వారికి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మొక్కలు నాటడంలో ముందు వరుసలో ఉంటుందని బొగ్గు ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ తప్పక మొక్కలు/చెట్లను నాటాలని అలాగే చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల వారికి కూడా మొక్కలను నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వారు ఇప్పటివరకు 19,775 మొక్కలను నాటడం జరిగిందని ఈరోజు ఈ కార్యక్రమంలో 225 మొక్కలను నాటి 20,000 మొక్కలు నాటుతానని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యమై ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటాయని తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ వనమహోత్సవములో భాగంగా కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటడానికి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. చైర్మన్ ఒక్కరే 20 వేల మొక్కలు నాటి మన అందరికీ ఆదర్శంగా ఉన్నారని,కొత్తగూడెం జీకే ఓసీ డంప్పై 225 మొక్కలు నాటడం ద్వారా ఈ రికార్డు సొంతం అవుతుందని ఆ రికార్డును మన కొత్తగూడెం ఏరియాలో నెలకొల్పడం ఎంతో గర్వించదగిన విషయమని అన్నారు. చైర్మన్ చేసిన మొక్కల నాటే బృహత్తర కృషికి గుర్తింపుగా విశ్వగురు వారు వరల్డ్ రికార్డులో చోటు ఇవ్వడం జరిగిందన్నారు. వారు ఆరేళ్లలో సింగరేణిలో 35కు పైగా చిట్టడవులను సృష్టించి,దేశంలో 20 వేల మొక్కలను నాటిన మొదటి సివిల్ సర్వీసెస్ అధికారిగా రికార్డు నెలకొల్పడం జరిగిందని అన్నారు. ఇందు నిమిత్తం సర్టిఫికేట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ తో విశ్వ గురు సంస్థ వారు చైర్మన్ ని సన్మానించారు.అనంతరం జిఎం (సిడిఎన్) ఎస్.డి ఎం. సుభాని చైర్మన్ ఆరేళ్లలో సింగరేణి ఏరియాల నందు నాటిన ప్లాంటేషన్ లపై దృశ్యరూపకమున పుస్తకమును రూపొందించి ఆ పుస్తక ఆవిష్కరణ ను చైర్మన్ చే చేయించడం జరిగింది. అనంతరం ఈ వన మహోత్సవ కార్యక్రమాని కి హాజరైన వ్యక్తులు మాట్లాడుతూ ముందుగా చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే మనమందరం వారిని స్ఫూర్తిగా తీసుకొని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి భావితరాల వారికి సమతుల్యమైన వాతావరణం ఇవ్వడంలో తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ తో పాటు డైరెక్టర్ (ఈ,ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు , డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెం రాజు, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణగౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, జిఎం ( సిడిఎన్ ) ఎస్.డి ఎం సుభాని, మర్ది కర్ణాకర్ రెడ్డి, ఇంట్రెప్రెనేర్, లిగ్నేంటింగ్ మైండ్స్ స్మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వాక్ ఫర్ వాటర్, సత్యవోలు రాంబాబు, ఎండి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్, జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు, ఎస్ ఓ టు జిఎం జి.వి కోటిరెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ కే సూర్య నారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జె. గట్టయ్య, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎం వి నరసింహారావు, ఏజిఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఫారెస్ట్ మేనేజర్ హరినారాయణ, జికేఓసి మేనేజర్ రామచంద్ర మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు జికేఓసి ఓసి అధికారులు, ఇతర నాయకులు , సూపర్వైసర్లు, ఉద్యోగులు, ఎస్ఎన్పిసి సిబ్బంది డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు 44వ డివిజన్లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ



**సి కె న్యూస్ ప్రతినిధి** స్థానిక ఖమ్మం కార్పొరేషన్ 44 డివిజన్లో 60 కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది. 44వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ పాలేపు విజయ వెంకటరమణ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను పేద ప్రజలకు అందించడ%శీ% జరిగింది ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారికి తుమ్మల నాగేశ్వరావు గారికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు పేద ప్రజలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం వలన ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియజేసినారు. డివిజన్లో మరికొందరికి త్వరలో రెండో విడతగా పేద ప్రజలకు అందజేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు కాంగ్రెస్ డివిజన్ నాయకులు ప్రజలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ప్రత్యేక అదేవిధంగా రేషన్ కార్డులు మంజూరు చేయడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తూ డివిజన్ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం ఈ సందర్భంగా చేయటం ఎంతో సంతోషంగా ఉందని ప్రజలు అన్నారు

# ఖమ్మంలో కాషాయం జోష్..!

- రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం
- వంద కార్లతో భారీ కాన్వాయ్
- కూసుమంచి శివాలయంలో పూజలు
- ఖమ్మం వీధుల్లో బైక్ ర్యాలీ సందడి
- అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి
- మేధావులతో సమకాలీన అంశాలపై చర్చ
- భారీగా తరలివచ్చిన కార్యకర్తల కదలిక
- పార్టీ కార్యాలయ ప్రారంభంతో కొత్త శకం

**సి కె న్యూస్ ప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ పునాది మరింత బలపడేలా ఈ పర్యటన సాగింది. సంప్రదాయ పూజలతో ప్రారంభమై, మేధో మంతనంతో ముగిసిన ఈ పర్యటనలో పార్టీ భావితరాల కార్యకలాపాలకు దిశానిర్దేశం లభించింది.

నాయకునిగూడెం వద్దే వందలాది కార్యకర్తలు కార్లపై చేరుకుని భారీ కాన్వాయ్ ద్వారా స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, ఇతర నేతలు రాష్ట్ర అధ్యక్షునికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.
రామచంద్రరావు మొదట కూసుమంచిలోని శివాలయాన్ని దర్శించి గణపతి పూజలతో పర్యటనకు శుభారంభం చేశారు. స్థానికులు సాంప్రదాయబద్ధంగా పూలతో స్వాగతం పలికారు. అనంతరం ఖమ్మం నగరంలో వేలాది మంది కార్యకర్తల బైక్ ర్యాలీతో దత్త తిరిగారు. వైరా రోడ్డు మీదుగా జడ్పీ సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది.
అక్కడ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించారు. ఇది సమాజంలో న్యాయం, సమానత్వం పట్ల పార్టీ కట్టుబాటును చూపించింది. ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా నేతల కాన్వాయ్ సప్తపది ఫంక్షన్ హాల్కి చేరగా, అక్కడ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలకు ఉద్దేశించి ప్రసంగించారు.
ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ. .. బీజేపీ మాత్రమే ప్రజల పక్షాన నిలబడి వ్యవస్థను మారుస్తుంది. ఖమ్మంలో పార్టీ బలపడటం నా ప్రధాన లక్ష్యం," అని చెప్పారు.
పలు నియోజకవర్గాల నుంచి వచ్చిన నాయకులు తమ ప్రాంతీయ సమస్యలు వివరించి, పార్టీ బలోపేతానికి సూచనలు చేశారు. మేధో మంతనంలో మౌలిక అవసరాలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి.
ఈ అనంతరం ఖమ్మం బైపాస్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కొత్త బీజేపీ జిల్లా కార్యాలయాన్ని రామచంద్రరావు ప్రారంభించారు. ఈ కార్యాలయం పార్టీ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారనుంది. ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు.
తర్వాత సూర్యతేజ ఫంక్షన్ హాల్లో మేధావులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా పరిస్థితులు, సామాజిక సమస్యలు, రాజకీయ వ్యూహాలు వంటి అంశాలపై వారి అభిప్రాయాలను విన్నారు.



ఖమ్మం పర్యటన ముగిసిన అనంతరం రామచంద్రరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బయలుదేరారు. ఈ పర్యటన బీజేపీకి స్థానికంగా మళ్లీ ఉత్సాహం నింపింది. పూజలతో ప్రారంభమై, బహిరంగ కార్యక్రమాలు, మేధోచర్చలతో ముగిసిన ఈ పర్యటన కార్యకర్తల్లో నూతన ధైర్యాన్ని కలిగించింది.

# జూలై 31న జాబ్ మేళా నిర్వహణ ....

- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి
- ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -29:
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 31న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఓయాసిస్ ఫర్టిలిటి కంపెనీ, హైదరాబాద్ లో ఒక ఫ్లోర్ కోఆర్డినేటర్ పోస్ట్, ఆర్ట్ కోఆర్డినేటర్ ఒక పోస్ట్, పేషెంట్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్ 2 పోస్ట్ లు (మహిళలు), బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ (మేల్ ) 2 పోస్ట్ లు, అడ్మిన్ ఎగ్జిక్యూటివ్ (మేల్) ఒక పోస్ట్, ఒక పేషెంట్ కౌన్సిలర్ (మహిళలు) ఏదైనా డీగ్రి విద్యార్హతతో, 2 స్టాఫ్ నర్స్ పోస్టులు ఏ.ఎన్.ఎం, జి.ఎన్.ఎం, బి.ఎస్సి నర్సింగ్ విద్యార్హతతో, 2 ఫార్మాసిస్టు పోస్ట్ లు డిప్లోమా లేదా డీగ్రి ఇన్ ఫార్మసీ విద్యార్హత ఉండాలని అన్నారు. ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని అన్నారు.

మధుకాన్ షుగర్, పవర్ ఇండస్ట్రీలో ట్రైనీ అసిస్టెంట్ (బి.ఏ/ బికాం), ట్రైనీ ( ఐటిఐ ఫిట్టర్), ట్రైనీ కెమిస్ట్ (బి.ఎస్సి కెమిస్ట్రీ), జిఈటి (బీటెక్) విద్యార్హతతో 24 పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని, వీటికి దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులకు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనం ఉంటుందని తెలిపారు.

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలో 50 బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయని వీటికి 20 నుంచి 35 సంవత్సరాలు గల పురుషులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా డిగ్రీ విద్యార్హత సరిపోతుందని, వేతనం 20 వేల 688 రూపాయలతో పాటు పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ లభిస్తాయని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ఖాళీగా ఉన్న మొత్తం 86 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

# కెఓసి బ్లాస్టింగ్ వల్ల నష్టపోతున్న గిరిజనులకు నష్టపరిహారం ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ డిమాండ్.





సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్ )జూలై 29
టేకులపల్లి మండలం కోయగూడెం ఓసిలో జరిపే బ్లాస్టింగ్ వల్ల, బొగ్గు డంపింగ్ వల్ల కిష్టారం గ్రామంలో ఆదివాసీల ఇండ్లు బీటలు వారి ప్రమాదకరంగా మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కిష్టారం గ్రామంలో సిపిఎం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బొగ్గు మసి దుమ్ముతో పంటలు నాశనం అవుతున్నాయని, ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆయన విమర్శించారు. సింగరేణి సంస్థ కోసం, సాగు భూములతో పాటు, ఆదివాసీల ప్రాణాలు కూడా కోల్పోతున్నారన్నారు. సింగరేణి సంస్థ మాత్రం భూసేకరణ సందర్భంగా మాయమాటలతో గిరిజనులను మోసం చేశారని ఆయన విమర్శించారు. కిష్టారం గ్రామంలో ఆసుపత్రి నిర్మించాలని అయన డిమాండ్ చేశారు. దుమ్ము ధూళి వల్ల వరి పొలాలు, పత్తి, మిర్చి పంటలు మసిబారిపోతున్నాయని అన్నారు. పంటలు నష్టపోతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు, గ్రామం లో చదువుకున్న యువకులకు, భూముల కోల్పోయిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సాగు భూములు కోల్పోయిన వారికి కొందరికి ఇంకా నష్టపరిహారం, పునరావాసం అందలేదని, వారికి వేంటనే నష్టపరిహారం, పునరావాసం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కదుదుల వీరన్న, జోగ దశరథ్, చింత రమేష్ బాబు, జబ్బ రామకృష్ణ, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసి కోర్సుల గురించి విస్తృత ప్రచారం కల్పించాలి.....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన పూర్తి చేసి ప్రతిపాదనలు పంపాలి
- ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలి
- ప్రభుత్వ విద్యా సంస్థల్లో టాయిలెట్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై మున్సిపల్ కమీషనర్ లు దృష్టి పెట్టాలి
- జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి
- ఐటిఐ, ఏటిసి ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుధ్య నిర్వహణ, పెట్రోల్ పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -29: ఐటిఐ, ఏటిసి సెంటర్ లలో ఉన్న కోర్సుల గురించి జిల్లాలో విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మంగళవారం ఐటిఐ ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుధ్య నిర్వహణ, పెట్రోలు పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో బి.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్ ప్రతినిధులతో కలిసి గుర్తించిన స్థలాలను పరిశీలించి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అనుకూలంగా ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, రఘునాథపాలెం, మధిర, సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలం తహసీల్దార్ల సమన్వయంతో ఎంపిక చేయాలని అన్నారు. ప్లాంట్ నిర్మాణానికి గల అవకాశాలపై రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ఐటిఐ, ఏటిసి కేంద్రాలలో మొత్తం 255 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలను కవర్ చేస్తూ ఐటిఐ, ఏటిసి కోర్సుల పట్ల యువతకు అవగాహన కల్పించాలని, వీటికి జెడ్పీ సీఈఓ, మున్సిపల్ కమీషనర్ పూర్తి సహకారం అందించాలని అన్నారు.

ఐటిఐ, ఏటీసీ సెంటర్ లో అందుబాటులో ఉన్న కోర్సులు, సీట్ల గురించి చిన్న, చిన్న వీడియోలు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని అన్నారు. ఇంటర్ డ్రాప్ ఔట్ విద్యార్థుల వివరాలను సేకరించి, వారికి ఐటిఐ, ఏటీసీ కోర్సుల గురించి వివరించి వారికి ఆసక్తి కల్గిన కోర్సులో జాయిన్ చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లాలో అక్షరాస్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల పరిధిలో చదవడం, రాయడం రాని వారిని గుర్తించాలని అదనపు కలెక్టర్ అదనపు డి.ఆర్.డి.ఓ. ను ఆదేశించారు. అక్షరాస్యత పెంచడం పై రిసోర్స్ పర్సన్ కు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన 10వ తరగతి పాస్ కాని ప్రజలకు అవగాహన కల్పించి ఆగస్టు 5 వరకు ఓపెన్ స్కూల్ లో జాయిన్ చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివృద్ధి పనులను చేసామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎక్కడైనా టాయిలెట్ మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్ మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులకు మున్సిపాలిటీల ద్వారా అవసరమైన ప్రతిపాదనలు ఆగస్టు 10 లోపు అందించాలని అన్నారు.

మున్సిపాలిటీలలో ఉన్న జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేని పక్షంలో 5 కంప్యూటర్ లతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సుల వివరాలు, అందుబాటు లో ఉన్న సీట్లపై మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ద్వారా ప్రచారం చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్డీఓ నరసింహా రావు, అడిషనల్ డిఆర్డీవో జయశ్రీ, ఖమ్మం మున్సిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్,
సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీ బీజేపీ నూతన కమిటీకి ఘన సన్మానం



సి కే న్యూస్ షాద్ నగర్:జులై 29:భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ మున్సిపాలిటీ నూతన కమిటీనీ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో, షాద్ నగర్‌లోని సాయిరాజా ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి 11 ఏళ్ల విజయవంతమైన పాలనను కొనియాడుతూ, బీజేపీ సిద్ధాంతాలపై నిబద్ధతతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ మాట్లాడుతూ, “నూతన కమిటీకి నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. స్థానికంగా బీజేపీ బలోపేతం కావాలంటే అందరం కలిసికట్టుగా పనిచేయాలి” అని పేర్కొన్నారు. ఈ సందర్భంలో యువమోర్చా రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ మాట్లాడుతూ, యువతే పార్టీ భవిష్యత్తు అని, ప్రతి కార్యకర్త తన శ్రమతో పార్టీ పటిష్టతకు తోడ్పాటుచేయాలని సూచించారు. ప్యాట అశోక్, స్థానిక సమస్యల పరిష్కారానికి కార్యాచరణ అవసరం అని స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యుల వివరాలు కూడా ప్రకటించబడ్డాయి. వారిలో ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కోశాధికారి మరియు సాధారణ సభ్యులు ఉన్నారు. ఈ కమిటీని శాలువాలతో సత్కరించారు.

ఇసునతి శ్రీను నూతన కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఎస్టీ మోర్చా మోహన్ సింగ్ స్థానిక సమస్యలపై కార్యకర్తలకు బాధ్యతను గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో మల్చలం మురళి, శ్రీనివాస చారి, సుధాకరప్ప, బోయ కురుమయ్య, రంగన్న గౌడ్, కుడుముల బాలరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. మహిళా మోర్చా, యువ మోర్చా సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అందెల శ్రీరాములు యాదవ్ గారిని సన్మానించుకున్న బిజెపి నాయకులు మున్నూరు యుగెంధర్, కర్రెడ్ల నరేందర్ రెడ్డి



సి కే న్యూస్ షాద్ నగర్ జులై 29:భారతీయ జనతా పార్టీ కేశంపేట మండలంలో కార్యకర్తల కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ అందేలా శ్రీరాములు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కేశంపేట మండల పరిధిలోని 12 ఎంపీటీసీలు 29 సర్పంచులు జడ్పిటిసి గెలవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట కార్యవర్గ సభ్యులు అందె బాబాయ్య రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి పాపారావు, మండల ప్రబారి చెంది మహేందర్ రెడ్డి కన్వీనర్ మహేష్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ సుశీల**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లింగారెడ్డిగూడెం గ్రామం ఐడియల్ స్కూల్ సమీపంలో గుర్తుతెలియని మహిళా శవం లభ్యం అయింది. షాద్ నగర్ ఎస్సై సుశీల తెలిపిన వివరాల ప్రకారం...లింగారెడ్డి గూడ గ్రామం ఐడియల్ స్కూల్ వద్ద కుళ్లిపోయిన స్థితిలో గుర్తు తెలియని మహిళా శవం లభ్యమైనట్లు తెలిపారు. మహిళా వయసు దాదాపు 35 సంవత్సరాలు ఉండవచ్చు అన్నారు. అదేవిధంగా మహిళా మృతి చెంది దాదాపు నాలుగు నుంచి అయిదు రోజులు అయి ఉండవచ్చు అన్నారు. మృతి చెందిన మహిళ ఎరుపు రంగు చీర ధరించి ఉన్నట్టు అదేవిధంగా ఎడమ చేతికి ఏదో ఆపరేషన్ అయినట్టు, అదే చేతికి గాజు ధరించిందన్నారు. అదేవిధంగా మృతదేహం వద్ద చెప్పులు కూడా లభ్యమైనట్లు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.



# మండల కార్యవర్గ సమావేశం స్థానిక సంస్థల ఎన్నికల కర్యశాల

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా పనిచేయండి**

**రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్**

సి కే న్యూస్ షాద్ నగర్:జులై 29:భారతీయ జనతా పార్టీ కేశంపేట మండలంలో కార్యకర్తల కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అందేల శ్రీరాములు మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికల్లో 12 ఎంపీటీసీలు 1 జెడ్పిటిసి కచ్చితంగా గెలువలని కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి
పాపారావుమాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 మోసా పూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబన్న మాట్లాడుతూ....అన్ని పార్టీల కన్నా మంచి నాయకత్వం,గట్టి కార్యకర్తలు ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు అలవోకగా ఎంపిటిసి, జడ్పిటిసి గెలిసే పరిస్థితి ఉంది. టిఆర్ఎస్, కాంగ్రెస్ ను ప్రజలు నమ్మలేక పోతున్నారు మండల కన్వీనర్ కంచుకోట మహేష్ గారు మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ కార్యకర్తల బలం స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ రుచి చూడబోతోంది. కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు కేశంపేట్ మండల అధ్యక్షురలు
రొల్లు రాధిక మండల ఎన్నికల ప్రబారి చెంది మహేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కల్వకొలు తిరుపతి. తట్టేపల్లీ నరసింహ మరియు ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు మోటే శ్రీనివాస్ ,పసుల నరసింహ, సొప్పరి నరసింహ, రోల్లు రఘురాం గౌడ్, సిల్వెర్ లింగయ్య, కానం ఉదయ్ గౌడ్, ,పండురంగారెడ్డి,శక్తి కేంద్రం ఇన్చార్జి లు బూత్ అద్యక్షులు మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

